జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,జనవరి 27,2026

## రాజ్యాంగంలో రాజ్యాంగం 5,6వ షెడ్యూల్స్:మొట్టడం రాజబాబు




**జనసముద్రం న్యూస్,జనవరి తేది 26**

అల్లూరి జిల్లా పాడేరురాజ్యాంగంలో రాజ్యాంగం 5,6వ షెడ్యూల్స్ అని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు అన్నారు.రిపబ్లిక్ డే ను పురష్కరించుకొని మండలంలో దేవరాపల్లిలో జరిగిన రిపబ్లిక్ డే కార్యక్రమంలో పాల్గొన్న రాజబాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగమని,రాజ్యాంగం సుమారు 1,46,385 ఇంగ్లీష్ పదాలతో 448 అధికరణలు(ఆర్టికల్స్)తో,25 భాగాలుతో,12 షెడ్యూళ్లతో సుధీర్ఘమైనా రాజ్యాంగం 1949 నవంబర్ 26న అమోదించబడింది.

1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది. 1949 లో అమోదించినపప్పుడు 395 అధికరణలు,22 భాగాలు 8 షెడ్యూల్స్ ఉండేవి తర్వాత సవరించబడ్డాయి.మన రాజ్యాంగం రూపొందించడానికి 2 సంవత్సరాల నెలల18 రోజులు పట్టిందని,మన రాజ్యాంగం ప్రపంచంలోని సార్వభౌమ దేశాలన్నింటిలోను పెద్దది, సుధీర్ఘమైనది.ఈ రాజ్యాంగం పౌరుల ప్రాథమిక హక్కులు హక్కులను,చట్టం ముందు సమానత్వాన్ని, న్యాయం,స్వేచ్ఛ వంటి విలువలు కాపాడుతుందని, రాజ్యాంగం 1950 జనవరి 26 వ తారీకునా అమలైంది, అదే రోజు రాజ్యాంగంలో రాజ్యాంగమైనా ఆదివాసీల రాజ్యాంగమైనా 5,6వ షెడ్యూల్స్ అమలులోకి వచ్చాయి కానీ పాలకులు మాత్రం అమలు చేయకపపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.రిపబ్లిక్ డే కార్యక్రమంలో దేవరాపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు,మాజీ జెడ్పీటీసీ మచ్చల మత్స్యరాజు, ఎంవీవీఎస్ ప్రసాద్,మచ్చల బాబురావు, కుమ్మరి రామలింగం, పంచాయతీ కార్యదర్శి స్వామినాయుడు,. సచివాలయం సిబ్బంది, యువత, పిల్లలు పాల్గొన్నారు.

## వెల్దుర్తి తహశీల్దార్ రాజశేఖర్ నాయక్‌కు ప్రశంసా పత్రం
## కలెక్టర్ కృతిక శుక్ల చేతుల మీదుగా పురస్కారం



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 26**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వెల్దుర్తి మండల తహశీల్దార్ రాజశేఖర్ నాయక్ జిల్లా స్థాయి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరిగిన అధికారిక వేడుకల్లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. రెవెన్యూ విభాగంలో ఆయన కనబరుస్తున్న ఉత్తమ పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న చొరవను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందజేసింది.

ఈ సందర్భంగా తహశీల్దార్ రాజశేఖర్ నాయక్ మాట్లాడుతూ..

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నందుకు ఈ గుర్తింపు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, మండల ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన విజయానికి సహకరించిన ఉన్నతాధికారులకు మరియు మండల రెవెన్యూ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

తహశీల్దార్‌కు ప్రశంసా పత్రం లభించడం పట్ల మండల రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీస్ బాషా కి ప్రశంసా పత్రం




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 26**

మాచర్ల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ నఫీస్ బాషా తన విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించినందుకుగాను పల్నాడు జిల్లా కలెక్టర్ గారు మరియు ఎస్పీ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఈ ప్రశంసా పత్రం ప్రదానం చేయబడింది.

శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించడం, నేరాల నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం, న్యాయచట్ట పరిజ్ఞానంలో విశేష నైపుణ్యం కలిగి ఉండి కేసులను సమర్థంగా పరిష్కరించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది.

గత సంవత్సరం కూడా రాష్ట్రస్థాయి సేవా పథకం అందుకోవడం ద్వారా ఆయన కృషికి ఇప్పటికే గుర్తింపు లభించింది. వరుసగా లభిస్తున్న ఈ గౌరవాలు మాచర్ల రూరల్ సీఐ అంకితభావం, పనితనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## అనంతరాజుపేట సచివాలయం 2 లో ఘనంగా జరుపుకున్న 77వ గణతంత్ర దినోత్సవం..!!
## రైల్వే కోడూర్ జడ్పిటిసి రత్నమ్మ మరియు గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో జరిగినది..!!



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 26 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట పంచాయితీ గ్రామ సచివాలయం 2 లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది.. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు జడ్పిటిసి రత్నమ్మ, అంగన్వాడి టీచర్ గాయత్రి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శివయ్య మరియు సచివాలయం సిబ్బంది డిజిటల్ ఆపరేటర్ రమణ. మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.. రైల్వే కోడూర్ జడ్పిటిసి రత్నమ్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు, భారతీయులందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది..

## బాల్య వివాహాల నివారణలో కృషి చేస్తున్న సర్పంచ్ కి ఘన సన్మానం..!!




**తిరుపతి జిల్లా ఇంచార్జ్ న్యూస్ జనవరి 26 జనసముద్రం న్యూస్**

కడప జిల్లా, చింతకొమ్మదిన్నె మండలం, చింతకొమ్మ దీన్నే గ్రామంలో బాల్య వివాహాలను అరికట్టడంలో చురుకైన పాత్ర పోషించిన సర్పంచ్ ని ఘనంగా సన్మానించారు...

బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటిని నివారించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తూ సర్పంచ్ కీలకంగా వ్యవహరించారు...

ఈ కార్యక్రమంలో రెడ్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సి ఎస్ డబ్ల్యూ ఓ విజయ నిర్మల రెడ్స్ ఎన్జీవో మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు...

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది...

## లక్కిరెడ్డి హనీమిరెడ్డి కి ఉత్తమ సేవా పురస్కారం.



**మైలవరం జనవరి 26: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామ అభివృద్ధికి రూ. కోటి వేచించి బి4 కార్యక్రమంలో భాగంగా విశేష సేవలందించిన లక్కిరెడ్డి హని మిరెడ్డికి ఉత్తమ సేవ అవార్డు లభించింది. విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ లక్ష్మీశ ,సిపి రాజశేఖర్ బాబు, చేతుల మీదగా ఈ పురస్కారాన్ని అందజేశారు హనిమీ రెడ్డి తరపున వైసీపీ నాయకుడు తోట తిరుపతిరావు ఈ అవార్డును స్వీకరించారు

## బాలికల కస్తూర్బా గాంధీ కళాశాలలో ఘనంగా జరుపుకున్న 77వ గణతంత్ర దినోత్సవం..!!
## కార్యక్రమానికి హాజరైన రైల్వే కోడూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ గోశాల దేవి, మరియు శాంతయ్య, రమేష్, బాలు..



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్
జనవరి 26 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గంలో ఓబులవారిపల్లి మండలం కస్తూర్బాగాంధీ బాలికల స్కూలు మరియు కళాశాలలో 77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొనిన రైల్వేకోడూరు నియోజవర్గ ఇన్చార్జి గోశాల దేవి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, రైల్వే కోడూరు నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు, పెనగలూరు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్తూరు అనిల్ కుమార్, పుల్లంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నన్నం శివకృష్ణ ఆధ్వర్యంలో జెండా వందనం చేసి విద్యార్థినిలకు వ్యాసరచన, ఆట పోటీలలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ, ఒక కచ్చితంగా నియమ, నిబంధనలు మన దేశానికి లేకపోవడం వలన ఆ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో ఒక కమిటీని ఏర్పరచుకొని వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి ఆరోజు ఆ మహానుభావుడు ఒక పటిష్టమైన రాజ్యాంగాన్ని తయారు చేయడానికి 2 రెండు సంవత్సరాల, 11 నెలల 18 రోజులు పట్టింది. దీనిని 1950 జనవరి 26న ఈ రాజ్యాంగాన్ని అమలుపరిచారు. ఆరోజున భారతదేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య శక్తివంతమైన దేశంగా ఆవిర్భవించింది.. మన రాజ్యాంగం మనకు హక్కులతో పాటు కర్తవ్యాలను నేర్పిస్తుంది. ఐక్యత, సమానత్వం న్యాయమని విలువలతో మన దేశంముందుకెళ్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తించి ఆరోజు కేంద్ర ప్రభుత్వం ఆయన మరణానంతరం 1990 లో భారతదేశ అత్యున్నత పురస్కారం "భారతరత్న "బిరుదుతో సత్కరించారు..

స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు, విద్యార్థులు మంచి పౌరులుగా దేశ అభివృద్ధికి మన వంతు బాధ్యతను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల స్కూలు మరియు కళాశాల టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు..

## సిపిఐ కార్యాలయం వద్ద ఘనంగా జరుపుకున్న 77వ గణతంత్ర దినోత్సవం..!!
## ఈ కార్యక్రమానికి కామ్రేడ్స్ నాయకులు హాజరు..!!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్
జనవరి 26 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో కోడూరు పట్టణం పార్టీ కార్యాలయం దగ్గర మండల పార్టీ కార్యదర్శి దార్ల రాజశేఖర్ అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య జాతీయ జెండాను ఎగరవేయడం జరిగినది

ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఎం గంగాధర్.చింతలపూరి నాగమ్మ. బికేఎంయు ఏరియా కార్యదర్శి ఎం జయరామయ్య హాజరు కావడం జరిగినది

ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య. ఎంగ గంగాధర్ మాట్లాడుతూ.. జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు.శ18 భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950




జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు అని అన్నారు

జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్‌ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజు చేయాలని నిర్ణయించారు.

1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకూ ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారు. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకొన్నారు అని అన్నారు..

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ సహాయ కార్యదర్శి గంగాపూర్ తేజ్ కుమార్. అంగనవాడి నాయకులు లక్ష్మమ్మ .ఏ ఐ ఓ ఎఫ్ ఏరియా కార్యదర్శి నరసయ్య. ఏఐటియుసి నాయకులు యాదయ్య. సిపిఐ నాయకులు కటారి గోపాల్. రోజమ్మ. భవన నిర్మాణ కార్మిక నాయకులు నరసింహులు. సుమో యూనియన్ నాయకులు వెంకీ. తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ పాల్స్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం: దేశభక్తిని చాటిన విద్యార్థుల ర్యాలీ









**విజయవాడ (ఎనకేపాడు),
జనవరి 26: జలసముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ శివారు ఎనకేపాడులోని సెయింట్ పాల్స్ పబ్లిక్ స్కూల్ (సెయింట్ పాల్స్ పబ్లిక్ స్కూల్) ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

పాఠశాల ప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు చేతుల్లో మువ్వన్నెల జెండాలను పట్టుకుని, దేశభక్తి నినాదాలు చేస్తూ ఎనకేపాడు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో కూడిన బ్యానర్లను ప్రదర్శిస్తూ, మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ, తమ పాఠశాల "లెర్నింగ్ బై డూయింగ్" (నేర్చుకోవడం మాత్రమే చేయడం) అనే సూత్రంతో విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందిస్తోందని, అందులో భాగంగానే ఇలాంటి జాతీయ పండుగలను విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగం పట్ల గౌరవం, క్రమశిక్షణ కలిగిన పౌరులుగా విద్యార్థులు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎనకేపాడులో సెయింట్ పాల్స్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ ర్యాలీలో జాతీయ జెండాలతో పాల్గొన్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు.

## యల్ .బి.ఆర్.సి.ఇ. లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**మైలవరం జనవరి 26: (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజికల్ డైరెక్టర్స్ మరియు యన్ .యస్. యస్. యూనిట్ మరియు ఎన్ .సి.సి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి కో–ఫౌండర్ & హానరరీ ఛైర్మన్, ముఖ్య అతిధిగా విచ్చేసి జెండా ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ భక్తిని పెంపొందించుకొని భారత దేశ అభివృద్ధి కి తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు అలాగే భారత దేశం గణతంత్రం సాధించి 77 సంవత్సారాలలో ఎన్నో రంగాలలో పురోగతి చెందిందని, భారత దేశంలో నైపుణ్యతకు కొదవ లేదని తెలిపారు ప్రెసిడెంట్ జి .శ్రీనివాస రెడ్డి , మాట్లాడుతూ ఆ రోజు దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి.. తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించిన మహానీయులను. స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను





స్మరించుకుందాం అని మరియు గణతంత్ర దినోత్సవంలో భాగ స్వాములు అయినందుకు ప్రతి ఒక్కరు గర్వపడాలని, దేశ అభివృద్ధికి కుల, మత, లింగ తార తమ్యాలు లేకుండా పాటు పడాలని ఆకాక్షించారు. అనంతరం ఎన్ సి సి ,ఆర్మీ, విభాగమునకు చెందిన విద్యార్థినులు మరియు కళాశాల భద్రతా సిబ్బంది మార్చ్ ఫాస్ట్ ను ప్రదర్శించారు. స్ఫూర్తి క్లబ్ వారు నిర్వహించిన వ్యాసరచన , డెబిటింగ్ లాంటి వివిధ పోటీలను నిర్వహించి , అందులో గెలుపొందిన విద్యార్థిని , విద్యార్థులకు బహుమతులను అందచేశారు .

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ .జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు , వైస్ ప్రిన్సిపాల్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, గోగులమూడి సాంబశివారెడ్డి , ఫిసికల్ డైరెక్టర్స్ .యమ్ .బేబీ రాణి , ఎస్.దుర్గా రెడ్డి, , యన్.యస్.యస్. ప్రోగ్రామ్ అధికారి .బి.శివ హరి ప్రసాద్ , ఎన్.సి.సి.ఇన్ ఛార్జ్ .ఆర్.పవిత్ర, అధ్యాపకేతర సిబ్బందిమరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మైలవరం పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు పోస్టులు భర్తీ.

**మైలవరం జనవరి 26: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పరిధిలోని మైలవరం మండలంలోని మైలవరం , జి కొండూరు, కొండపల్లి, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, వెలగలేరు , వెల్లటూరు అంగన్వాడీ కార్యకర్తలు మరియు అంగన్వాడి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నవి వాటి భర్తీ నిమిత్తం పథక సంచాలకులు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వారి ప్రణాళిక ప్రకారం ఖాళీ పోస్టులు భర్తీ నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయట మరియు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుట జరిగింది.కావునఅర్హతకలిగినమహిళాఅభ్యర్థులు27-01-2026 నుండి -5-2-2026 సాయంత్రం 5 గంటల లోపల మైలవరం ఐసి డిసి ఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి అభ్యర్థి స్వయంగా వచ్చి అప్లికేషన్ ఇవ్వాల్సిందిగా కోరుచున్నారు. దీనికి అర్హతలు

1. అంగన్వాడి ఆయా పోస్ట్ కు 10వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలి
2: ది.01.07.2025 నాటికి 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలు వరకు
3: ఎస్టి ఎస్సి బీసీ అభ్యర్థులు లేటెస్ట్ కుల ధ్రువీకరణ పత్రము జారీ చేయాలి
4: అదే గ్రామంనకు సంబంధించి లేటెస్ట్ నివాస ధ్రువీకరణ పత్రము ఉండాలి
5: ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు జత పరచవలెను.
6: విధవరాలు అయినచో భర్త మరణం ధ్రువీకరణ పత్రము జతపరచాలి
7: విధవరాలు అయ్యుండి మైనర్ పిల్లలు ఉన్నచో పిల్లల జననాలు ధ్రవీకరణ పత్రము జతపరచాలి
8: అంగవైకల్యం కలిగి ఉన్నచో వైకల్య ధృవీకరణ పత్రము జతపరచాలి
9: అనాధలు అయినచో ధ్రువీకరణ పత్రం
10: లేటెస్ట్ పాస్పోర్ట్ ఫోటోలు 2: పైన తెలిపిన విధంగా సర్టిఫికెట్లు జతపరచాలని చెప్పారు. కావున ఇలాంటి అవకాశాన్ని తిరువూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా

## మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.



**మైలవరం జనవరి 26: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లో ప్రభుత్వ ఆసుపత్రిలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగండ్ల ప్రసాద్, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జయప్రకాష్ జాతీయ జెండాని ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. మెరిట్ పొందిన డాక్టర్ రమ్య ,స్టాఫ్ నర్స్ తనుజ , సూపర్ వైజర్ దయాకర్ ల కు సర్టిఫికెట్లను అందజేశారు.

## లీలావతి స్కూల్ ఉత్తమ సేవా పురస్కారం.





**మైలవరం జనవరి 26: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం కేంద్ర ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా ప్రధాన ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ముక్త లక్ష్మీనారాయణకు జిల్లా ఉత్తమ సేవా పురస్కారాలు సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ,అందజేశారు గత 43 సంవత్సరాలుగా గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధి మరియు వారి ఉన్నతికి విశ్లేషంగా కృషి చేస్తున్నందుకు ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్టు ఆయన తెలిపారు ఈ అవార్డు విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లా ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డును స్వీకరించినట్లు చెప్పారు నాకు త్రోడ్ పడినటువంటి రాష్ట్ర జిల్లా మండల అధికారులు సమస్త సిబ్బందికి సమస్త కార్యదర్శి లకు విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమిషనర్ బి రాజశేఖర్ బాబు జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీశ తదితులు పాల్గొన్నారు.

## చాతరాజపల్లి వెంకట్రావు ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న ఏపీ ఆర్డీసీ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్ జనవరి:26**

గన్నవరం నియోజకవర్గం, నున్న గ్రామ జనసేన నాయకుడు చాతరాజపల్లి పవన్ తండ్రి దివంగత వెంకట్రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం సోమవారం పెనుగంచిప్రోలులో జరిగింది. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎపి ఆర్‌డిసి) డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ పాల్గొని, వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం పవన్ కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పొదిలి దుర్గారావు, ఉపాధ్యక్షుడు పసుపులేటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల నాగరాజు, కార్యదర్శి అంకం సాయి, సంయుక్త కార్యదర్శి షేక్ రిజ్వాన్, రామవరపాడు గ్రామ ఉపాధ్యక్షుడు తిరుమరెడ్డి రాము పాల్గొన్నారు.

అలాగే పార్టీ నాయకులు కోలా సతీష్, కొట్టే రాజేష్, అన్నంశెట్టి నాగరాజు, లాయర్ కటకం చిన్నారావు, బత్తిన చలపతిరావు, పురంశెట్టి నరసింహారావు, కుమ్మరి నరేష్ తదితర జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైఎస్.ఆర్ సిపి పార్టీ నాయకులు






**మైలవరం జనవరి 26: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం ఉన్నత పాఠశాల మైలవరంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గం సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరంలి జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు, అని చెప్పారు , అనంతరం జండా ఎగురవేసిన తరువాత పిల్లలకు 10 వ తరగతి, పిల్లలకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమం చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు మైలవరం ఎంపీపీ ఇస్లాతు స్వామి ,ఇస్లావత్ ప్రసన్న రాణి . స్వర్ణాల తిరుపతిరావు స్కూలు ఉపాధ్యాయులు , తల్లితండ్రులు, పాల్గొని , ప్రజలందరికి 77 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి జెండాను ఎగరవేశారు.

## గన్నవరం మండల బీజేపీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం మండల బీజేపీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షుడు నీలం అశోక్ ఆధ్వర్యంలో జరిగాయి.

ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాదెండ్ల మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన నాదెండ్ల మోహన్ మాట్లాడుతూ..

దేశంలోని సంస్థానాలను ఏకం చేసి భారతదేశాన్ని ఒకటిగా మలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను ఈ సందర్భంగా స్మరించుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు ఎంతో చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. 2047 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' లక్ష్యంతో అభివృద్ధి



చెందిన భారత్‌ను నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కానూరు శేషు, మాధవి, అసెంబ్లీ కన్వీనర్ కులమద్దాలు ఫణికుమార్, గన్నవరం మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,



ఉంగుటూరు మాజీ అధ్యక్షుడు రామకోటి, నీటి సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, జనరల్ సెక్రెటరీలు పీవీ బాలాజీ, ఏ. కృష్ణసాయి, వెంకటకృష్ణ, యువమోర్చా నాయకుడు పాము సిద్ధు, కిసాన్ మోర్చా గ్రామ అధ్యక్షులు కే. శ్రీనివాసు, చంటిబాబు, రాజు, మండల ట్రెజరర్ అప్పల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్







**విజయవాడ:జనవరి 26: జన సముద్రం ప్రతినిధి సురేష్**

మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు, సిబ్బందికి ఆయన గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ పాల్గొన్నారు. అలాగే ఏపీ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి, ఎపిఐఐసి డైరెక్టర్ మండలి రాజేష్, గన్నవరం నియోజకవర్గ నాయకులు, ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు.

## ఓటు నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి.

**గల్లవరం జనసముద్రం ప్రతినిధి సురేష్ జనవరి 26**

జాతీయ 16వ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని, గన్నవరం నియోజకవర్గ నాయకులు కోలా సతీష్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో నిర్వహించిన కొత్త ఓటు నమోదు కార్యక్రమం విజయవంతమైంది.

విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు పొదిలి దుర్గారావు పర్యవేక్షణలో ప్రసాదంపాడు నేషనల్ హైవే-16 పై ఉన్న ఇసుజు షోరూమ్ వద్ద, పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం నుంచే యువత, మహిళలు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఉత్సాహం చూపారు.

**అర్హత:** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఆయుధం వంటిదని, అర్హులైన వారు ఓటు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ



కార్యక్రమం చేపట్టారు.

పార్టీలకు అతీతంగా గ్రామంలోని పెద్దలు, కూటమి నాయకులు, వీరమహిళలు , యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఓటు మన హక్కు - మన బాధ్యత:**

ఈ సందర్భంగా పొదిలి దుర్గారావు మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు అత్యంత కీలకమైనది. 18 ఏళ్లు నిండిన ప్రతి




ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలి. కోలా సతీష్ కుమార్ దిశానిర్దేశంలో ప్రజలందరికీ ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మైలవరం మార్కెట్ యార్డ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**మైలవరం జనవరి 26: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పొనకళ్ళ నవ్యశ్రీ ఆధ్వర్యంలో మైలవరం మార్కెట్ యార్డులో ఘనంగాగణతంత్రదినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.

ఏఎంసి చైర్ పర్సన్ నవ్యశ్రీ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు.అనంతరం ఆవిడ మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన మొదట గణతంత్రదినోత్సవం జరుపుకున్నామని రాజ్యాంగాన్ని నిర్మించుకుని ప్రతి పౌరుడు కొన్ని హక్కులను పొందగలిగారు అనివ్యాఖ్యానించారు.అప్పటివరకు ఉన్న బ్రిటిష్ సామ్రాజ్యం పాలన నియమాలు మారి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని దాని



ద్వారా స్వేచ్ఛ,సమానత్వం పొందగలుగుతున్నామని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని దాని యొక్క విశిష్టతను కొనియాడారు.అనంతరం అవుట్సోర్సింగ్ సిబ్బందికి యూనిఫామ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోనకళ్ళ నవ్య, శీలం బ్రహ్మయ్య, ఏ



ఎంసి ,వైస్ చైర్మన్ చేబ్రోలురాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సెక్రటరీ శ్రీనివాసరావు,అసిస్టెంట్ సెక్రటరీ రవికుమార్,సూపర్వైజర్ బాలాజీ,ఎల్.డి.సి రాజేంద్ర మరియు ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొ నీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఒంటిమిట్ట మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 26:**

ఒంటిమిట్ట మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ దామోదర్ రెడ్డి,సిఐ కార్యాలయంలో సిఐ నరసింహరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాతమ్మ, ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాసులు, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారువైఎస్సార్ కడప జిల్లా..



ఒంటిమిట్ట గ్రామ సచివాలయంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది మన జాతీయ జెండాను గ్రామ సచివాలయ పంచాయతీ సెక్రెటరీ కిషోర్ గారు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది ఇందులో సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రీన్ అంబాసిడర్లు అందరూ పాల్గొనడం జరిగిందిఈరోజు జనవరి 26 తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు కొత్త మాధవరం జెడ్పి హైస్కూల్ నందు పిల్లలకు ఆలూరు నరసింహాలు టిఫిన్ ఇడ్లీ ఉప్మా ఏర్పాటు చేసి ఉన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నామాల వెంకటయ్య ఒంటిమిట్ట మండలం ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య కొత్త మాధవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు నామాల వెంకటసుబ్బయ్య కొండమాచపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదు శ్రీనివాసులు జెడ్పీ హైస్కూల్ టీచర్స్ పాల్గొని ఉన్నారుఒంటిమిట్ట మండలం, నరవకాటిపల్లి గ్రామ సచివాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో నరవకాటిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి నరసమ్మ, వెంకటరెడ్డి, సెక్రటరీ దినేష్ కలిసి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఒంటిమిట్టమండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు వి. నరసింహులు, యం. రవిశంకర్, బి. నాగరాజు, వి. వెంకట సుబ్బయ్య ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులపతి,వార్డ్ సభ్యురాలు రాజేశ్వరి సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు అందాల్సిన ఫలాలు పాలకుల జేబుల్లోకి వెళ్తున్నాయి: గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్ జనవరి 26:**

పేద ప్రజలకు చెందవలసిన సంక్షేమ ఫలాలు నేటి పాలకుల జేబుల్లోకి వెళ్తున్నాయని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి విమర్శించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఆమె జాతీయ జెండాను ఎగురవేశారు.

**ఈ సందర్భంగా ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ..**

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రులు, ఎమ్మెల్యేలు అందినకాడకు దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల మధ్య దోపిడీ సొమ్ము పంచుకోవడంలో వచ్చిన తేడాలు పత్రికల ద్వారా బయటపడటం ప్రజలందరూ చూస్తున్నారని పేర్కొన్నారు.



హామీల విస్మరణ: గత వైఎస్ఆర్ ప్రభుత్వం 98 శాతం హామీలను అమలు చేసిందని, నేటి ప్రభుత్వం తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేయకుండా ప్రజలను వంచిస్తోందని విమర్శించారు.

విద్యా, వైద్యం దూరం: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో తమ అనునయులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తూ, పేదలకు విద్యా వైద్యాలను దూరం చేస్తున్నారని మండిపడ్డారు.

రాజకీయ వేధింపులు: ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ధ్వజమెత్తారు.

వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన ప్రభుత్వ నిర్బంధాలను లెక్కచేయకుండా వైఎస్ఆర్ పార్టీ బాధితుల తరపున పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాతులూరి శివ నాగరాజా కుమారి, నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు, పార్టీ లీగల్ అడ్వకేట్, క్రిస్టియన్ సెల్ నాయకులు పొలిమేర పేతురు, శివాజీ, మరీదు రాంబాబు, లుక్కా ప్రసాద్, మేరీ, కిరణ్, మహిళా నాయకురాళ్లు ఈద పద్మ, రజిని, పూజిత, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు:మదనపల్లి

## మదనపల్లి డిఎస్పీ గారి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్.



**జనసముద్రం న్యూస్, జనవరి 26**
**మదనపల్లి (అన్నమయ్య జిల్లా), :**

దేశ రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లి డిఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటాయి.
ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..
ఎందరో మేధావులు, త్యాగధనుల నిరంతర కృషి ఫలితంగా మన దేశానికి అత్యున్నతమైన రాజ్యాంగం లభించిందని కొనియాడారు. 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన ఈ రాజ్యాంగం భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపిందని గుర్తుచేశారు.
పోలీస్ సిబ్బంది రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, ప్రజల హక్కులను కాపాడుతూ నిబద్ధతతో, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.
శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, సామాన్య ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా సేవలు అందించడమేలక్ష్యంగా పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి , మదనపల్లి డిఎస్పీ శ్రీ యస్. మహేంద్ర , ఏఆర్ డిఎస్పీ శ్రీ డి. ఏడుకొండల రెడ్డి, పలువురు పోలీసు అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మదనపల్లిలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

## ఘనంగా జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్.








**జనసముద్రం న్యూస్, జనవరి 26:**
**మదనపల్లి (అన్నమయ్య జిల్లా)**

మదనపల్లి పట్టణంలోని స్థానిక బీటీ కళాశాల పోలీస్ పరేడ్ మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్, ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ పాల్గొన్నారు.
జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్రీయ సెల్యూట్ స్వీకరించారు.
అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారితో కలిసి కలెక్టర్ ఓపెన్ టాప్ జీపులో పరేడ్ మైదానాన్ని కలియతిరిగి, వివిధ దళాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ ప్లాటూన్ల మార్చ్ ఫాస్ట్ క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకుంది.
ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు.
విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బందికి కలెక్టర్ మరియు ఎస్పీ సంయుక్తంగా ప్రశంసా పత్రాలను అందజేసి, వారిని అభినందించారు.
పోలీసులు ప్రదర్శించిన ప్రత్యేక విన్యాసాలు అందరినీ అబ్బుర పరిచాయి. "వందేమాతరం" అంటూ విద్యార్థినీ విద్యార్థులు చేసిన నినాదం వీక్షకులను ఆకట్టుకుంది.
ఈ గర్వకారణమైన వేడుకలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ శివ్ నారాయణ శర్మ, ఐఏఎస్, మదనపల్లి సబ్ కలెక్టర్ శ్రీమతి చల్లా కళ్యాణి, ఐఏఎస్, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎం. వెంకటాద్రి, మదనపల్లి డీఎస్పీ ఎస్. మహేంద్ర, రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, ఏఆర్ డీఎస్పీ డి. ఏడుకొండల రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట నుండి 20 మంది యువకులు

## పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిక.

**చిలకలూరిపేట, జనసముద్రం .**

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బిజెపిలోకి నూతన చేరికలు చిలకలూరిపేట పట్టణ నుండి నరసరావుపేట వరకు సుమారు 15 కార్లలో ర్యాలీగా వెళ్లి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు నాయకత్వంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట జిల్లా కార్యాలయంలో సుమారు 20 మంది బచ్చు శరణ్ కుమార్ నాయకత్వంలో బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశికుమార్ , పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నభట్ల ఆదిత్య, మరో ప్రధాన కార్యదర్శి ఘంటా విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు బీజేవైఎం ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లుగుజ్జు మహేష్, చిలకలూరిపేట పట్టణ ఉపాధ్యక్షులు కోట చంద్ర నాయుడు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తెల్లబాటి మనోహర్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ వంకాయలపాటి వంశీ, పట్టణ మాజీ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, బీజేపీ నాయకులు కోమటి వాసు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని, పట్టణ కార్యదర్శి గుమ్మా బాలకృష్ణ, బీజేపీ పార్టీ లో నూతనంగా చేరిన బచ్చు శరణ్ కుమార్ మరియు వారి మిత్ర బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...





# నెహ్రూనగర్ 3వ వార్డు లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్,మాచర్ల, జనవరి 26;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ మూడో వార్డు సచివాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు కందుల నారాయణరెడ్డి, గట్ల కోటిరెడ్డి, ఇందూరి త్రిపురా రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్.కె మస్తాన్, ఎస్.కె కాశీం, కొప్పుల గోపి, సత్యం, సుబ్బారావు, రామ్మూర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సి సి రోడ్డుకి భూమి పూజ



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జనవరి 26 ద్వారకాతిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేక కృషితో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ సహకారం తో జాజులకుంట గ్రామపంచాయతీ మలసానికుంట గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ. 23 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాయిల రమేష్ ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు ప్రతాపనేని సుధీర, కె.వెంకటేశ్వరరావు కలకండ శ్రీను,గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు ,చిన్న గ్రామమైన అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాటల మనిషి కాదు, చేతల మనిషి అని ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు.

# తివర్ణ పతాకానికి గౌరవ వందనం చేసిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్ ,జనవరి 26,**
**కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల,కన్నాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మరియుEx ఎపెడా డైరెక్టర్ (ఇండియా) & కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి.విద్యాసాగర్ పాల్గొని మహనీయుల చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ లను అందజేశారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ..దేశం కోసం మహనీయులు చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగదీశ్వరి కోరారు. ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి.విద్యాసాగర్, ఎంపీటీసీలు బాజీ , గణపతి సొసైటీ ప్రెసిడెంట్ వీరరాజు, టెలికామ్ డైరెక్టర్ ఎస్.కె సుభాని ,తెలుగుదేశం పార్టీ





అధ్యక్షులు, బి.వి.ఆర్ గంట్లయ్య , సెక్రటరీ సరికుప్పల. వినోద్ కుమార్, కన్నాపురం జనసేన పార్టీ అధ్యక్షులుభోగిశెట్టి.రాఘవ, తెలుగుదేశం నాయకులు నగేష్ ,చినబాబు , వెంకటేష్ రావు, విప్పే.చంద్రం, యర్రమళ్ళ రాజు, ఉప్పాటి వెంకటరావు, కొవ్వాసు శ్రీను దొర, కన్నప రాజు దొర, ఉమామహేశ్వరరావు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, కూటమినాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని మహిళ దుర్మరణం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 26 జనవరి :-**

అన్నమయ్య జిల్లా మదనపల్లిలో టిప్పర్ ఢీ కొట్టి మహిళా దుర్మరణం పాలైన విషాదకర సంఘటన సోమవారం జరిగింది. పట్టణంలోని సీటీఎం రోడ్డు దేవత నగర వద్ద గుర్తుతెలియని మహిళను, ఓ టిప్పర్ ఢీకొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. స్థానికులు గమనించి వెంటనే స్థానిక తాలూకా పోలీసులకు సమాచారం అందించారు.
చనిపోయిన మహిళ ఎవరనేది ఇంకా తెలియ రాలేదు.

# గంగూరుపంచాయతీ గ్రేడ్ 1కార్యదర్శి వి.ఎస్ ప్రకాష్ నాథ్ కు ఉత్తమ పురస్కారం



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా లో ప్రతిభ సాధించిన పలు శాఖల అధికారులకు కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ చేతుల మీద ఉత్తమ పురస్కారం అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా కార్యదర్శి ప్రకాష్ నాథ్ విధుల్లో ప్రతిభ ను గుర్తించి సోమవారం డిపిఓ.జె.అరుణ.కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ఆయన పురస్కారం అవార్డును అందుకున్నారు. ప్రకాష్ నాద్ ఇప్పటికే ఎన్నో గ్రామాల్లో విధులు నిర్వర్తించారు.ఆయన తనదైన శైలిలో శైలిలో ప్రజలకు సేవలు అందించటం అదేవిధంగా ఎటువంటి ఆరోపణలు ఆయన పై రాకపోవడంతో ఉన్నతాధికారులు ప్రకాష్ నాథ్ ను గుర్తించి ఆయనకు అవార్డును అందజేశారు. తన సేవలను,ప్రతిభ ను గుర్తించిన ఉన్నతాధికారులకు ప్రకాష్ నాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారత సేవా రత్న అవార్డు అందుకున్న డా. షేక్ మహబూబ్ వలి





**మార్కాపురం జనవరి 26 (జన సముద్రం న్యూస్)**

వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షులు, ప్రముఖ సమాజ సేవకులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రతిష్ఠాత్మక భారత సేవా రత్న అవార్డును అందుకున్నారు. రాజస్థాన్ రాజధాని జైపూర్ నగరంలోని రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో యోగదానం సహారా సమితి ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని స్పెషల్ గెస్ట్‌గా ఆహ్వానించగా, ఆయన చేపడుతున్న నిరంతర సమాజ సేవలను గుర్తించి ఈ అవార్డును బహుకరించారు. యోగదానం సహారా సమితి ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆయనకు ఇది 111వ అవార్డు కావడం గమనార్హం.
ఈ అవార్డును రాజస్థాన్ మాజీ న్యాయమూర్తి, సిక్కిం రాష్ట్ర మాజీ చీఫ్ జస్టిస్ నరేంద్ర కుమార్ జైన్, డీఐజీ అనిల్ కుమార్ జైన్, మాజీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ రమేష్ చంద్ర త్రిపాఠి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరేంద్ర సింగ్‌లు కలిసి డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారికి ప్రదానం చేశారు.
అవార్డు స్వీకరణ అనంతరం డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ తనను ఈ గౌరవానికి ఎంపిక చేసిన యోగదానం సహారా సమితి ఆఫ్ ఇండియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితమే తన లక్ష్యమని, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## జనసేన పార్టీ కార్యాలయం నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**మైలవరం జనవరి 26:జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లో జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ,ఆధ్వర్యంలో మైలవరం జనసేనపార్టీ కార్యాలయం నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల, రామ్మోహన్రావు(గాంధీ), జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు.అనంతరం గాంధీ మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన మొదట గణతంత్ర దినోత్సవం జరుపుకున్నామని రాజ్యాంగాన్ని నిర్మించుకుని ప్రతి పౌరుడు కొన్ని హక్కులను పొందగలిగారు అనివ్యాఖ్యానించారు.

అప్పటివరకు ఉన్న బ్రిటిష్ సామ్రాజ్యం పాలన నియమాలు మారి భారత రాజ్యాంగం అమలులోకి





వచ్చిందని దాని ద్వారా స్వేచ్ఛ,సమానత్వం పొందగలుగుతున్నామని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని దాని యొక్క విశిష్టతను కొనియాడారు.అనంతరం మిఠాయిలు జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ పొనకళ్ల నవ్యశ్రీ,జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి కుమారి,ఏఎంసీ డైరెక్టర్లు ఆకుతోట లక్ష్మీ తులసి,కొండపల్లి మణికంఠ, చంద్రగూడెం పిఏసిఎస్ డైరెక్టర్ ప్రతి తిరుపతిరావు, మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్,టౌన్ ఉపాధ్యక్షులు జి.వి రవితేజ,మండల నాయకులు ఆకుతోట ఈశ్వర్,కూసుమంచి కిరణ్ కుమార్, చంద్రాల మురళీకృష్ణ,మాదాసు సుబ్బారావు,గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగా నాగేశ్వరరావు(నాని), ఏ.శివరాంప్రసాద్,జనసేననాయకులుఎం.హరికృష్ణ, తమ్ముంద్రు నవీన్,షేక్ బడే హజరత్,కళ్యాణ్, చింతకింద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ పేరుతో రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోం దళారులను హెచ్చరించిన రైతు సంఘం మాజీ నాయకుడు శుక్ల బోయిన రాంబాబు

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్, జనవరి 26,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో సీడ్ పేరుతో రైతులను మభ్యపెట్టి దళారులు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని రైతు సంఘం మాజీ నాయకుడు శుక్ల బోయిన రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, నాణ్యత లేని సీడ్లు సరఫరా చేస్తూ పంటలు మొక్క దశలోనే నాశనం అవుతున్నా దళారులు బాధ్యత వహించడం లేదని ఆయన విమర్శించారు.

రైతులతో ఎలాంటి హామీ పత్రాలు, బిల్లులు లేకుండా సీడ్ పెట్టిస్తున్న దళారులు, పంట మధ్య దశలో గానీ, అంత్య దశలో గానీ నష్టం జరిగితే "ఇది మా తప్పు కాదు, రైతుల పొరపాటే" అంటూ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారని ఆయన అన్నారు. పంట పూర్తిగా నష్టపోయినా రైతులను తిరిగి బెదిరిస్తూ, నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంపెనీలప్రయోజనాలకోసం దళారులు అహర్నిశలు శ్రమిస్తూ,రైతులజీవితాలతో చెలగాటమాడుతున్నారని మా దృష్టికి వచ్చిందన్నారు.

నకిలీ సీడ్లు, గడువు ముగిసిన సీడ్లు సరఫరా చేయడం, ఎక్కువ ధరలకు సీడ్లు అమ్మడం, రైతులను అప్పుల్లోకినెట్టడంవంటిఅన్యాయాలుజరుగుతున్నాయని పేర్కొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేసే దళారులపై రైతు సంఘాల తరఫున తీవ్ర చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఉద్యమాలు చేపడతామని శుక్ల బోయిన రాంబాబు హెచ్చరించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, దళారుల అక్రమాలపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముటుకూరు జడ్పీ హైస్కూల్లో ఘనంగా జరిగిన 77వ రిపబ్లిక్ డే వేడుకలు

**జనసముద్రంన్యూస్, దుర్గి, జనవరి 26;**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జడ్పీ హైస్కూల్) లో ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వందేమాతరం గీతం ఆలపించి అనంతరం జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ కుక్కమూడి మరియదాసు జెండా ఎగురవేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య హాజరై గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఉపాధ్యాయులను అభినందిస్తూ స్కూల్ కు మంచి ఉత్తీర్ణతతో పాటు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని, రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును భారతీయులు అంత దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపు కుంటారని



దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగం అందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయాన్ని అందించిందని, రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ ప్రాముఖ్యతను గురించి వివరించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. అనంతరం ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రైజులు పంపిణీ చేశారు.

జనగణమన గీతం ఆలపించి ముగించారు.

ఈ కార్యక్రమంలో ముటుకూరు గ్రామ సర్పంచి దొండపాటి చెన్నయ్య, జనసేన దుర్గి మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు,గ్రామ నాయకులు ఏచూరి సీతారామయ్య,దొండపాటి అనంతరామయ్య,టిడిపి ఎస్సీ నాయకులు మాచర్ల యోహాను,మాచర్ల శ్రీను, ఎస్ఎంసి కమిటీ మెంబర్ మాచర్ల దేవదానం,మాచర్ల నిఖిల్, ఉపాధ్యాయులు పోతురాజు,లక్ష్మయ్య, రామారావు, శ్రావణి, మేరీ, పావని, సరోజిని పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన లింగా బ్రహ్మయ్య ను జడ్పీ హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, సిబ్బంది, ఛైర్మన్ అందరూకలిసిశాలువాలతోఘనంగా సన్మానించారు. విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండాను ఆవిష్కరించిన మదన్ మోహన్. షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ జనవరి 26**

లక్కిరెడ్డిపల్లి లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనుమల మదన్ మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు ఘనత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .

మన జాతిపిత మహాత్మా గాంధీజీ నాయకత్వంలో ఎందరో త్యాగామూర్తులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని దశాబ్దాల బానిస సంఖ్యలను తెంచిన ఆ అమరవీరులందరికి మనం కృతజ్ఞతభావంతో గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల చేత ప్రజల కొరకు పరిపాలించబడే ప్రజాస్వామ్యం మనమే పరిపాలించుకునే మన హక్కులను మనం కాపాడుకునే మన రాజ్యాంగాన్ని తయారు చేసుకుని





1950 జనవరి 26న భారతదేశం గణతంత్ర భారత దేశంగా అవతరించిందని భిన్న కులాలు,భిన్న మతాలు, భాషలు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వశీగా భారత రాజ్యాంగ సూత్రాన్ని ఆచరిస్తూ భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని లక్కిరెడ్డిపల్లి మండలాధ్యక్షులు యనమల మదనమోహన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ ,క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి , మండల కార్యదర్శి అమీర్ గారు, సీనియర్ నాయకులు ధర్మరాజు,మండ్ల రామాంజనేయులు, సోడి వెంకటేశ్వర్లు యాదవ్,బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, బిజెపి కృష్ణయ్య, మురికినాటి వెంకటరమణ, కావలి ఆంజనేయులు,నాగమల్లయ్య నాయుడు,

యోగాంజుల్ రెడ్డి, రఘురామరాజు, రవి శంకర్ రాయల్ తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, బోనాల ధన, ఆర్కేహేమంత్,సహదేవ,డీలర్ అన్వర్ భాష, ముక్తార్ అహ్మద్, మక్బుద్, రిజ్వాన్, చలపతి, సంజీవరాజు, ఆదిమూలం గంగయ్య, చింతకుంటపల్లి బాబు, రామచంద్ర,రవి,మర్రిపాటివెంకటేష్,సుబ్బరామయ్య, టిడిపినాయకులుకార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి ధాన్యం అందజేస్తున్న రంగయ్య అప్పారావుపేట గ్రామ రైతులు



**హనుమాన్ జంక్షన్ జనసముద్రం ప్రతినిధి సురేష్**

బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి రంగయ్య అప్పారావుపేట గ్రామ రైతులు ధాన్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ సంవత్సరం పంటలు బాగా పండాయని స్వామివారి నిత్య మహానై వైద్యానికి, పూజా కార్యక్రమాలకు, దేవాలయానికి ధాన్యం అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ వక్కలగడ్డ చంద్రశేఖర రావు, పరుచూరి ప్రసాద్, నల్లిబోయిన రాఘవులు, నల్లిబోయిన వెంకట సాంబశివరావు, నల్లిబోయిన శ్రీనివాసరావు, నల్లిబోయిన లక్ష్మణ స్వామి, కాట్రగడ్డ లక్ష్మీనారాయణ, నగుళ్ల వీరబాబు, కొల్లి శంకర్రావు, మామిడాల సుబ్బారావు, తదితరులు ధాన్యం అందజేసినట్లు తెలియజేశారు. స్వామివారి నిత్య నైవేద్యానికి, అన్న ప్రసాద వితరణకు పూజా కార్యక్రమాలకు ధాన్యాన్ని ఉపయోగిస్తామని సుకన్య తెలియజేశారు

## పొందుగల లో ఘనంగా జెండా పండుగ





**మైలవరం జనవరి 26,జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పొందుగల గ్రామంలో ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం పీ పీ ఇస్లావత్ ప్రసన్న రాణి, ఇస్లావతు స్వామి, పొందుగల ప్రెసిడెంట్ గుగులోతు కోటమ్మ, గుగులోతు రాంబాబు, గుగులోతుబూరియనాయక్, ప్రముఖులు ,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ,తల్లితండ్రులు ,ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జెండాను ఎగరేశారు, తదుపరి మహాత్ముల యొక్క గొప్పతనాన్ని వివరించారు. తదుపరి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎనికెపాడులో వైఎన్ఆర్చారిటీస్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ





**గన్నవరం (ఎనికెపాడు), జనవరి 26: జనసముద్రం ప్రతినిధి సురేష్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గన్నవరం నియోజకవర్గం ఎనికెపాడు గ్రామంలోని ఆడిచిన వాడ కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైఎన్ఆర్చారిటీస్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. వైఎన్ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిడుమోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాతూరి రామయ్య, అలాగే మాధు బోసు, మాధవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చదువు ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకుంటారని అతిథులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, టీచర్లు మరియు వైఎన్ఆర్ చారిటీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా ఉపాధి చట్ట రద్దుకు వ్యతిరేకంగా వినతి పత్రం



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, జనవరి 26,**

రిపబ్లిక్ డే సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకొచ్చిన మోడీ ప్రభుత్వం నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కొయ్యలగూడెం లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ పేటలోని శ్రీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాంబాబు మాట్లాడుతూ, 2005లో వామపక్షాల పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును పెట్టిందని గుర్తు చేశారు.ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ బీజేపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆ పేరును తొలగించి 'వీబీ రామ్ జి' అనే కొత్త పేరుతో పాత ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం ద్వారా ఉపాధి కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఈ కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేసి పాత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ పార్క్ లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 26;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్కు నందు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా పూలమాలతో నివాళులర్పించడం జరిగింది. 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ... దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. మన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి రక్షణ కోసం లాగా ప్రతి ఒక్కరికి సమానమైన హక్కులు రిజర్వేషన్లు ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు, ప్రపంచ మేధావి,స్వేచ్ఛ సమానత్వం, సౌభాతృత్వం, చట్టాలు, హక్కులు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశ ప్రజలకు ప్రపంచ దేశాల కంటే పెద్ద రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని మనకు అందించడం జరిగింది. భారతదేశ ప్రజలకు స్వాతంత్రం వచ్చిన తర్వాత విముక్తి లభించింది.1949వ సంవత్సరంలో రాజ్యాంగం ఆమోద ముద్ర వేసి రాజ్యాంగ కమిటీకి అందజేయడం జరిగింది. 1950వ సంవత్సరంలో జనవరి 26వ తేదీన భారతదేశ ప్రజలకి గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం జరిగిందని అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గురజాల అప్పారావు మాట్లాడుతూ.. ఇప్పటికీ ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ భారత రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి చట్టాలను అమలు కావట్లేదని రాబోయే రోజుల్లో నైనా 1:4 నిష్పత్తి పకారం భారతదేశంలో ఆర్థిక అసమానతలు చక్క పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, హక్కులు సమానత్వం రావాలంటే ఆర్థిక సమానత్వం వస్తేనే భారతదేశంలో ప్రతి ఒక్క పౌరుడు కి చట్టబద్ధత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## 77 వ గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డే )సందర్భంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ,





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి26**

చింతలపూడి శ్రీ.పి.అశోక్ మరియు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, చింతలపూడి .అబ్దుల్ ఖలీల్ లకు అత్యుత్తమ పనితీరు కనబరిచిన అధికారులు గా చామకూరి శ్రీధర్ ,I .A.S., కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ , ఏ.పి. మంగళగిరి, అమరావతి, మరియు .రాహుల్ దేవ్ శర్మ ,I .P.S., డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏ.పి.మంగళగిరి, అమరావతి వారీ చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకున్నారు!

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# 77వ గణతంత్ర దినోత్సవాన్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి26**

ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ AMC ఆవరణలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను పునఃప్రారంభించారు. అనంతరం జాతీయపతాకాన్ని AMC చైర్మన్ చీదరాల దుర్గబ్బార్వతి మధుబాబు చేతులమీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చీదరాల మధుబాబు మాట్లాడుతూ ాావీజకి వచ్చే వర్తకులు, రైతులు స్తానిక కాలనీ వాసులకు ఈ మినరల్ ప్లాంట్ వాటర్ ఉపయోగపడుతుంది అని దీనికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ప్రధాన మంత్రికి, ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి26**

చింతలపూడి శాసనసభ్యులు వారి కార్యాలయంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా చింతలపూడి మండల మరియు పట్టణానికి చెంది న 13 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రు. 5, 26,537 లక్షల రూపాయల చెక్కులను మండల అధ్యక్షులు, సీఎంఆర్ఎఫ్ అప్లికేషన్ పెట్టేటప్పుడు తీసుకున్న రిఫరీలతో కలసి చెక్కులను అందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ విషయంలో మధ్యవర్తులు లేకుండా మాకు డైరెక్ట్ గా చెక్కులను ఎంతో పారదర్శకంగా అందిస్తున్నందుకు శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు.

## కొయ్యూరు మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.జనవరి తేది 26**

కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు బడుగు రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు ఏవోడి బాలమురళీకృష్ణ,డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్,మండల విద్యాశాఖ అధికారి రాంబాబు,వైస్ ఎంపీపీ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కంతారం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**కొయ్యూరు,జన సముద్రం న్యూస్.జనవరి తేది 26**

కొయ్యూరు మండలం, కంతారం గ్రామ సచివాలయం మరియు ఎంపీపీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ జంపా కన్నయమ్మ,మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరామమూర్తి,బీసీ కార్పొరేటర్ గాడి నాగమణి, అలాగే గ్రామ పెద్దలు పాల్గొని జాతీయ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి నినాదాలతో వేడుకలను విజయవంతం చేశారు.

## రామచంద్రారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు



**రామాపురం జనసముద్రం న్యూస్ జనవరి 26,**

రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం, బండ్లపల్లె గ్రామం వసంతవాండ్లపల్లెకు చెందిన పాపిరెడ్డి రామచంద్రారెడ్డి (నాని బార్ సిద్ధారెడ్డి తండ్రి)

మరణించిన వార్త తెలిసి, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు టీటీడీ మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు వారి స్వగృహాన్ని సందర్శించారు. స్వర్గీయ రామచంద్రారెడ్డి భౌతికకాయానికి సుగవాసి ప్రసాద్ బాబు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సిద్ధారెడ్డి ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

## ద్వారకాతిరుమల సొసైటీ ఉద్యోగి ఆత్మహత్య .



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 26 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల స్థానిక లింగయ్య చెరువు గట్టుపై బాలిన అంజిబాబు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ద్వారకాతిరుమలకు చెందిన బాలిన అంజిబాబు స్థానిక సొసైటీ పెట్రోల్ బంకుల్లో ఉద్యోగ పనిచేస్తున్నారు . అర్ధరాత్రి ఇంట్లోంచి బయటకు వచ్చి లింగయ్య చెరువుగట్టు వద్ద ఉన్న షెడ్డు వద్దకు వెళ్లాడు .అక్కడ షెడ్డు దూలానికి ఓ తాడును వేలాడదీసి ఉరి వేసుకునే ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు షెడ్డు వద్దకు వెళ్లి అంజిబాబు మృతదేహాన్ని క్రిందకి దించి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంజిబాబు మృతిపై అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి .సుధీర్ తెలిపారు.

## లక్కీరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ నందు ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం






**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 26జనవరి 26**

లక్కిరెడ్డిపల్లి మండలం లో వున్నా వ్యవసాయ మార్కెట్ నందు చైర్మన్ ఎస్ఎండి సేఫ్టీ నాయక్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిపారు స్వర్గస్తులైన మన స్వాతంత్ర వీరులందరికీ నివాళులర్పించి జాతీయ జెండాను చైర్మన్ నాయక్ ఎగరవేశారు నాయక్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం మనదని కులాలు, మతాలు వేరైనా సామరస్యంగా ఉండే ల వున్నా గొప్ప రాజ్యాంగం మనదని కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య మల్లీ నాయుడు వీరభద్ర నాయుడు, రఫీ, మహమ్మద్,పవనకుమార్ మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చింతలపూడి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసలు






**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జనవరి**

చింతలపూడి మండలానికి చెందిన రెవెన్యూ అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పెట్టి సెల్వి గారు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రజాసేవలో నిబద్ధత, విధి నిర్వహణలో ప్రతిభ, పారదర్శకతతో కూడిన పనితీరుకు గుర్తింపుగా ఈ గౌరవాన్ని అందించారు.

ఈ సందర్భంగా చింతలపూడి తహసిల్దార్ డియల్ ప్రమాద్వార,

రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ,వీఆర్వో సీరిల్ లకు లి"ఉత్తమ ఉద్యోగులు"లిగా గుర్తింపు లభించింది.

జిల్లా కలెక్టర్ పెట్టి సెల్వి గారు మాట్లాడుతూ, "ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా, న్యాయంగా అందించడంలో వీరి కృషి ఆదర్శప్రాయంగా ఉంది. ఇలాంటిఅధికారులుమరింత మంది ప్రజాసేవకులకు స్ఫూర్తినిస్తారు" అని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ సత్కారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్ అందుకున్న కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, దుర్గి, జనవరి 26:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామానికి చెందిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అలియాస్ (ప్రసాదరావు) కు మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్-2026 వచ్చిందని ఆయన పత్రిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మార్కాపురం జిల్లా, మార్కాపురం ప్రెస్ క్లబ్ నందు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ గొట్టిముక్కల చెన్నకేశవులు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి (26 జనవరి 2026) రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు రావడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి హైదరాబాద్ హైకోర్టు చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పివిపి అంజని కుమారి, కృష్ణాజిల్లా గుడివాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇ.రమణమ్మ, గ్లోబల్ హెల్ప్




ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ గాట్టేముక్కల చెన్నకేశవులు చేతులు మీదుగా ఈ అవార్డు అందుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. అవార్డుతోపాటు మెమోంటో, సర్టిఫికెట్ అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాల నుండి సామాజిక కార్యకర్తగా,దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజలకు ఉచితంగా నేను అందిస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు అందజేసినందుకు గొట్టిముక్కల చెన్నకేశవులకు, ఇ.అంజని కుమారి కి, సిఐ రమణమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్ మేర మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని, సమాజంలో మరింత ఎక్కువ సేవలు అందించటానికి నాలో ఉత్సాహం కలిగించిందని,బాధ్యతను కూడ పెంచిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అద్వాన్నుగా అందరికీ ఆయన రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు.

అవార్డు అందుకున్న అంబేద్కర్ సాహితి సమితి చైర్మన్, దళిత సాహితి వేత్త, గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ప్రోగ్రాం కన్వీనర్ డా నేలపూడి రామకృష్ణ కవి, సుమారు 40 మంది అవార్డు గ్రహీతలు, గుడివాడ ట్రాఫిక్ సిఐ రమణమ్మ , హైకోర్ట్ ఉద్యోగి అంజననీదేవి, నాగ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల టెట్ సమస్య త్వరలో పరిష్కారం

## ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు సవన్నగారి బాలాజీ

**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి 26**

వైష్ణవి స్టడీ సెంటర్ రాయచోటి నందు అపస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ హాజరైనారు .ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ మిత్రులందరు కూడా లెటర్ ద్వారా తమ మాతృ సంస్థ ద్వారా కేంద్ర మానవ వనరుల మంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్ ఇవ్వడం జరిగినది. తక్షణమే అధికారులతో మాట్లాడి టెట్ ఉపసంహారణకు సంబంధించిన చర్యలను తీసుకోవలసినదిగా ఆదేశించడం జరిగినది.

హై స్కూల్ ప్లస్ లలో ఉన్న పోస్టను తదుపరి విద్యా సంవత్సరంలో భర్తీ చేస్తారని తెలిఉపాధ్యాయులు అందరికీ కూడా ఏప్రిల్ మే మాసంలో బదిలీలు ప్రమోషన్లు జరుగుతాయని అలాగే ఎస్టీ మిత్రులకు లాంగ్వేజ్ ప్రమోషన్స్ ఇస్తారని తెలియజేశారు.

ఈసారి సర్వీస్ పాయింట్లకు డిస్మిల్స్ పాయింట్లు కేటాయిస్తారని తెలిపారు.

హై స్కూల్ ప్లస్ లలో ఉన్న పోస్టను తదుపరి విద్యా సంవత్సరంలో భర్తీ చేస్తారని తెలియజేశారు.




అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల హక్కులు సమస్యల పరిష్కారంలో కోసం పనిచేస్తున్న ఒక సంఘం అన్నారు .

ప్రధానంగా ఆ కార్యక్రమాలు ఉపాధ్యాయుల సంక్షేమంపై దృష్టి సారిస్తుందన్నారు.

జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబు& సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వముతో నేరుగా సంప్రదింపులు జరిపి ఇటు ప్రభుత్వానికి అటు ఉపాధ్యాయులకు అనుకూలంగా



ఉంటుందని తెలిపారు.

సమావేశానికి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఆంజనేయులు, సుబ్రమణ్యం, పరమేశ్వర రాజు,జిల్లా కార్యదర్శి బాలాజీ, ఓబుల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్ ఆంజనేయులు, శ్రీనివాసులు, దూల వారి పల్లె శ్రీనివాసులు, రమేష్ నాగేంద్రప్రసాద్ నాగరాజు జనార్ధన్ నాగరాజు నాయక్ సుబ్బరాయుడు, మనోహర తదితరులు పాల్గొన్నారు.

## భీరం శ్రీధర్ రెడ్డి స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జనవరి 26**

బీరం శ్రీధర్ రెడ్డి స్కూల్ నందు 77 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి .డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ , ముఖ్యఅతిథిగా గ్రూప్-1 అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను నేర్పిస్తుంది. చదువుతో పాటు మంచి విలువలను అలవరుచుకుంటేనే మీరు రేపటి మంచి పౌరులుగా ఎదుగుతారు. దేశం కోసం, సమాజం కోసం ఉపయోగపడే వ్యక్తులుగా మీరు ఎదగాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను



అని తెలియజేశారు. డైరెక్టర్ శ్రీమతి స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మన దేశానికి అత్యంత గర్వకారణమైన రోజు. ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లనే మనకు ఈ స్వేచ్ఛ లభించింది.

మీరు చదువులో ముందుండటంతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, బాధ్యతాభావాన్ని కూడా పెంపొందించుకోవాలి. దేశాన్ని ప్రేమించడం అంటే కేవలం మాటల్లో కాదు, మంచి పనుల ద్వారా చూపించడమే అని వివరించారు.

శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి లక్ష్యాలతో ముందుకు సాగి, భారతదేశానికి గర్వకారణంగా నిలవాలని ఆశిస్తున్నాను అని తెలియజేశారు.

విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాభావం పెంపొందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో కార్యక్రమానికి శోభను చేకూర్చారు.

కార్యక్రమం చివరలో దేశ అభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ శ్వేతా ,ఉపాధ్యాయులు, వ్యాయామఉపాధ్యాయులు,విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగియడంతో స్కూల్ యాజమాన్యం అందరికీ అభినందనలు తెలిపింది.

## అంగన్వాడి కేంద్రానికి కుర్చీల బహుకరణ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 26:**

భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో గల అంగన్వాడీ కేంద్రానికి రామల్ల రాజ్ కుమార్, పెగుడ శ్రీకాంత్, పిల్లల సౌకర్యార్థం కుర్చీలు, బ్లూటూత్ అందజేశారు, కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వప్న, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు




# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉత్తమ సేవా అవార్డులు ప్రశంసా పత్రాలు

## ప్రధాన ఉపాధ్యాయులు, పవిత్ర సిబ్బంది, చంద్రమ్మ మరియు విద్యార్థులు

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జనవరి 26**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారివల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె 02ప్రభుత్వప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగి పోగు. పవిత్ర,వారికి ఉత్తమ సేవా అవార్డు మరియు ప్రశంసా పత్రం సిబ్బంది పాణ్యం చంద్రమ్మ కు ఉత్తమ సేవా అవార్డు మరియు ప్రశంసా పత్రం అలాగే విద్యలోనూ ఆటలలోనూ ప్రత్యేక నైపుణ్యత చూపి ప్రత్యేక గుర్తింపు పొందిన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి అవార్డు ప్రశంసా పత్రాలు అందించి శాలవాలతో సన్మానించి పాఠశాల అభివృద్ధికి 15 సంవత్సరాలుగా ఎనలేని కృషి చేస్తున్న గొప్ప సేవా భావం గొప్ప హృదయం గల జె.డి.యు. ఎస్ ,జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి. ఇ. ఏ, రాష్ట్ర అధ్యక్షులు, విద్యార్థి దశ నుండి 104 జాతీయ, అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ఫిబ్రవరి 09న హైదరాబాద్ రవీంద్ర భారతి నందు ప్రముఖ సినీ హీరోల చేతుల మీదగా 105 వ అవార్డు నేషనల్ గాంధీ అవార్డు అందుకోనున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్, పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రభుత్వ పాఠశాలను ఎన్నో సందర్భాలలో ప్రత్యేకంగా



సందర్శిస్తూ పాఠశాల పని దినాలలో ఉపాధ్యాయుల పనితీరును గమనిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రత్యేకంగా పరిశీలిస్తూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిపోగు పవిత్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు ఏర్పాటు చేయించి ప్రత్యేక ఆటల పోటీలు ఏర్పాటు చేయించి
విద్యార్థులకు మరియు,ప్రధాన ఉపాధ్యాయులు నాగిపోగు పవిత్ర వారికి సిబ్బంది చంద్రమ్మ వారికి దుశ్యాలవా తో సన్మానించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అవార్డు అందించి పాఠశాల అభివృద్ధికి ఊపిరి ఉన్నంతవరకు నా వంతు సహాయం ఉంటుందని ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా విద్యార్థుల విద్యా సామాగ్రికి విద్యార్థుల విద్యాభివృద్ధికి విద్యార్థులు ఉత్సాహంతో విద్యను అభ్యసించుటకు విద్యార్థులు అటవీ ప్రాంతాల నుండి పాఠశాలకు ప్రయాణం చేయుటకు సొంత వాహనం ఆటో ఏర్పాటు చేస్తామని బహిరంగంగా చెప్పి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులను అలాగే గ్రామ పెద్దలను గ్రామస్తులను ఎంతో ఆనందోత్సహములు కలిగే విధంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులు అందరికీ లడ్డూ, మిఠాయిలను కారా ల ను అలాగే బాదుషా లను అలాగే విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి రెండు పెన్సిల్ లను రెండు పెన్నులను రెండు నోట్ పుస్తకాలను అలాగే ఆటలలో గెలుపొందిన వారికి పరీక్షల అట్టలను పలకలను జామెంట్రీ బాక్సులను భోజనం ప్లేట్లను అలాగే పేద విద్యార్థుల తల్లిదండ్రులకు నూతన వస్త్రాలను పేద విద్యార్థులకు నూతన వస్త్రాలను అందించి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 77వ గణతంత్రం దినోత్సవం రోజున ఒక ప్రత్యేక తీపి గుర్తుగా చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి నిలిచారని ప్రధానోపాధ్యాయులు నాగిపోగు. పవిత్ర, ఉపాధ్యాయ బృందం చంద్రమ్మ, పెంచలమ్మ, గ్రామ పెద్దలు విద్యార్థులు ప్రత్యేకంగా పత్రికారంగానికి తెలిపారు.

# దోపిడీలో జగన్ రెడ్డికి సాటి ఎవ్వరూ లేరు..!

- రాష్ట్ర అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?
- సవాల్ ను స్వీకరించే దమ్ముందా..? మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, రెంటచింతల, జనవరి 26;**

పల్నాడు జిల్లా రెంటచింతల లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ... ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు లూటీ అయ్యాయని, దోపిడీకి కాదేది అనర్హం అన్నట్టుగా సాగించిన దమనకాండలో జగన్ రెడ్డికి సాటెవ్వరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.
సోమవారం వివిధ కార్యక్రమాలపై రెంటచింతల విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు.
నకిలీ లిక్కర్, కల్తీ లడ్డు, శ్యాండ్, ల్యాండ్, మైన్ వంటి
అనేక దందాల్లో ఆయన చేసిన దోపిడీ అంతాఇంతా కాదన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో రైతుల భూములను కాజేయాలని చూసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. పాసు పుస్తకాలపై ఆయన ఫోటోను, నవరత్నాల పథకాలను ముద్రించి, రైతుల ఆస్తులపై పెత్తనం చెలాయించారని ఆరోపించారు. పాదయాత్ర పేరుతో మరో నాటకానికి తెర తీస్తున్నారని.., ఇప్పటికే ప్రజలు జగన్ అరాచక పాలనపై మండి పడుతున్నారని వివరించారు.
పాదయాత్రలో ప్రజలు తిరగబడతారని తెలిసి కూడా జగన్ ప్రజల్లోకి వెళ్లాలని చూస్తే.., మూల్యం చెల్లించుకుంటారని జోష్యం చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75 ఏళ్లలో వయసులో కూడా రాష్ట్ర



అభివృద్ధికి రూ. 20 లక్షల కోట్ల పెట్టుబల్లులు తీసుకొచ్చి యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తుంటే.., వైసిపి నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్ అండ్ కో ఎన్ని కుట్రలు చేసినా.., ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం 95% అమలు చేసిందని చెప్పారు.
ఈసమావేశంలో మండల టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ తహసిల్దార్ గా అవార్డు అందుకున్న వెల్దుర్తి తహసిల్దార్ రాజశేఖర్ నాయక్

## అభినందనలు తెలియజేసిన బీసీ కొండలు

**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి మండలం, జనవరి 26;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ మరియు మండల మెజిస్ట్రేట్ అయిన రాజశేఖర్ నాయక్ కు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహసిల్దార్ గా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయనకు బీసీ నాయకుడైన వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బత్తుల ఏడుకొండలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్తులో ఏ హోదాలో ఉన్న ప్రజలకు, అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ మంచి అధికారిగా పేరు




ప్రఖ్యాతల పెంచుకుంటూ భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ అవార్డులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.
ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న మండలం



మేజిస్ట్రేట్ కు వారి యొక్క ఆఫీస్ సిబ్బంది కి అభినందనలు తెలియజేశారు.

# జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మధురాసాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



- కడప ఇస్తిమా సభలు జయప్రదం
- నిరుపేదలకు దానధర్మాలు చేయండి -మదరాసా నిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభాన్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 26:**

ఒంటిమిట్ట మండల పరిధిలోని మలకాటుపల్లి క్రాస్ వద్దగల మదరసా నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నూరుల్లా ఇస్లాం రాష్ట్ర అధినేత అబ్దుల్ సుభాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేరళ రాష్ట్రానికి చెందిన డాక్టర్ పి అలికుట్టీస్ ఆయుర్వేద



మరియు మోడరన్ హాస్పిటల్ కొట్టాకల్ కు చెందిన వైద్యులైన చీఫ్ ఫిజీషియన్ డాక్టర్ పి రహమతుల్లా, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పి శిబతుల్లా, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ ఎన్ అహషన్ నిహద్, కె అబ్దుల్ రెహమాన్, కె హెచ్ షఫీవు రెహమాన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు తొలుత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పతాకం వందనం గావించారు. వారు మాట్లాడుతూ
ఒంటిమిట్ట మండల పరిధిలోని మదరసానందు గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందని అన్నారు. క్వారీ అబ్దుల్ సుభాన్పేదలకు ఆయుర్వేద వైద్యాన్ని అందించుతూ, దానితోపాటు ఆర్థికంగా సహాయ సహకారాలను కూడా అందించడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కేరళలో ఉన్న తమ హాస్పిటల్ కి వచ్చి ఎవరైనా వైద్యమును




చేయించుకోవచ్చని వారు పేదలకు సూచించారు. క్వారీ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ అల్లా అనుగ్రహతో ప్రతినెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నామని అన్నారు. నిరుపేదలకు దానధర్మాలు చేసి అల్లా దయ పొందాలన్నారుతాము నిర్మించిన ఆయుర్వేదము మరింత ఉన్నది చెందినట్లయితే మరికొంతమందికి సహాయ సహకారాలు అందించే అవకాశం ఉందని అన్నారు. కడపలో నిర్వహించిన ఇస్తిమా సూపర్ సక్సెస్ అయిందని పది నుండి 15 లక్షల వరకు భక్తులు హాజరయ్యారని వారు తెలిపారు. వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు ఆయుర్వేద మందులు ఉచితంగా పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఇమాములు, మౌజములు, వికలాంగులకు కుల మతాలకు అతీతంగా పేదలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న యువ నాయకుడు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 26 ద్వారకాతిరుమల.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ , మాజీ మంత్రి కొత్తపల్లి సామ్యుల్ జవహర్ పుట్టినరోజు సందర్భంగా వారిని సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపిన ద్వారకాతిరుమల మండల నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ ,బాబీ , సహృదయ్ , మణికంఠ , రాము తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో కెపి గూడెం లో జరిగిన రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 26;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కేతావత్ వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో కొత్తపుల్లారెడ్డిగూడెం లోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ వేడుకల్లో స్కూల్ హెడ్మాస్టర్ కావేరి మేడమ్ , స్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్ హనుమా నాయక్ , వైస్ ఛైర్మన్ జక్కుల స్వప్న కిరణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేఖ్య నాయక్, యువ నాయకులు తులాస్య నాయక్, బాలాంజీ నాయక్ తదితర గ్రామ పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్..!

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్,మాచర్ల, జనవరి 26;**

ప్రపంచ దేశాలకు ధీటుగా భారతదేశం ఎంతో శక్తివంతంగా ఎదుగుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వేదికపై విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. అనంతరం కార్యక్రమాన్నిఉద్దేశించిఎమ్మెల్యేజూలకంటిమాట్లాడుతూ.. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుందని తెలిపారు. ఈ 77 ఏళ్ల కాలంలో దేశం తిరుగులేని సైనికశక్తితో రక్షణ రంగం ఎంతో పటిష్ఠంగా ఉందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వంతో మతాలకు, కులాలకు అతీతంగా దేశం అనేక సంస్కరణ తీసుకొచ్చిందని గుర్తు చేశారు.
భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తుందని ఉద్ఘాటించారు.
అలానే ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు అడుగులు వేస్తుందని చెప్పుకొచ్చారు. రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రగతి వైపు రాష్ట్రాన్ని ప్రయాణించేలా




ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.
నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నిధులు కేటాయింపులు జరుపుతున్నారని గుర్తు చేశారు.
ఇప్పటికే కూటమి ప్రభుత్వం కుప్పంతో సమానంగా నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగు, సాగు, మౌలిక వసతులకు దాదాపు రూ. వెయ్యి కోట్లకు పైగా నిధులను వెచ్చిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్లవీడు ఎంపీపీ స్కూల్లో జరిగిన రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 26;**

77వ రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో గల ఎంపీపీ స్కూల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తుల అంకమరావు, కండ్లకుంట సొసైటీ ఛైర్మన్ బోయిన చిన్న లింగయ్య, టీడీపీ నాయకులు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు), బ్రహ్మయ్య పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు,పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట పి ఎస్ సి కి జిల్లాలో ప్రథమ స్థానం






**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, జనవరి 26:**

ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రసవాలలో,ఔట్ పేషెంట్,ఇన్ పేషెంట్ విభాగాలలో కడప జిల్లాలో ప్రథమ స్థానం మరియు రాష్ట్రంలో 7వ స్థానం సాధించినందులకుగాను ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి జ. భావన కు,స్టాఫ్ నర్స్ ఆర్ శ్రావణి కు , ఎం ఎల్ హెచ్ పి డి చంద్రిక గారికి 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడపలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నాగరాజు చేతుల మీదుగా ప్రశంసాపత్రం ఇవ్వడం జరిగింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## నిజాలను నిర్భయంగా వెలికి తీసే పత్రికలు గుడివాడ టైమ్స్, టైమ్స్ పవర్, పెన్ షాట్ పత్రికలు

## గన్నవరం సిపిఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి..





**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

నిజాలను నిర్భయంగా వెలికి తీసే పత్రికలు గుడివాడ టైమ్స్, టైమ్స్ పవర్, పెన్ షాట్ పత్రికలు అని గన్నవరం సిపిఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి అన్నారు. సోమవారం గన్నవరం సిపిఐ కార్యాలయంలో 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

రాష్ట్రంలో పత్రిక ద్వారా అవినీతి నీ ప్రభుత్వ పనితీరులను వెలుగులో తీసుకొచ్చే పత్రికలు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ పెద్ద వెంకటరత్నం కట్టేవరకు విజయరావు, మోహన్ రావు, బోయపాటి శివరామకృష్ణయ్య, నాగేశ్వరరావు, రెడ్డి, శ్రీనివాసరావు, టైమ్స్ పవర్ ఎడిటర్ బాపట్ల కిరణ్, పెన్ షాట్ ఉమ్మడి కృష్ణాజిల్లా ఇన్ చార్జ్ రేమల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులుకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ఘనంగా సన్మానం

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**



గణిత టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించడమే కాకుండా, సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు, వారి ఎదుగుదలకు ఉన్నత శిఖరాలకు ఎదగాలని తన వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట. వరుణ్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు



## ఇల్లూరు పంచాయతీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన నూతన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి.

**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

ఈరోజు ఇల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. మన గౌరవనీయులైన సర్పంచ్ ఆదిలక్ష్మి గారు చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయింది.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు,గ్రామ యువత మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొని విజయవంతంగా జండా ఆవిష్కరణ చేశారు

## మధిర అదనపు జూనియర్ సివిల్ జడ్జి కామ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ లో ఘనంగా 77 వ రిపబ్లిక్ డే వేడుకలు



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జూనియర్ సివిల్ జడ్జ్ దీప్తి వేముల..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్, ఎక్సైజ్ , న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం తండా లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మెదక్ జిల్లా ప్రతినిధి, ఎర్ర పురుషోత్తం జనవరి26( జనసముద్రం న్యూస్ ):-**

కొల్చారం మండలం సీతారాం తండా లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారాం తండా గ్రామపంచాయతీ ఆవరణలో నూతనంగా గెలిచిన సర్పంచ్ కమిలి మోహన్ సింగ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత శివ, పంచాయతీ వార్డ్ మెంబర్లు మాలవత్ శ్రీనివాస్, నుంసావత్ విజయలక్ష్మి, శ్రీనివాస్ లలిత, మంగీలాల్ , ఫుల్ సింగ్, నాయకులు హరిచంద్, రామచంద్రనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పైతరలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర, పురుషోత్తం జనవరి26( జనసముద్రం న్యూస్ ):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పైతర గ్రామపంచాయతీ ఆవరణలో నూతన సర్పంచ్, కొల్చారం మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజరెడ్డి పైతర గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేశారు . అనంతరం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణలో సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకోవడంతో ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థి విద్యార్థులకు ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వేడుకలు పాల్గొన్న గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. 77వ దినోత్సవ వేడుకలు భాగంగా సర్పంచ్ రవితేజ రెడ్డి, పైతర గ్రామ ఉపసర్పంచ్ సుధాకర్, గ్రామ పంచాయతీ వార్డు



మెంబర్లు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ ప్రజ్ఞ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు






**- ఈ పాఠశాలలో చెప్పుకోదగ్గ విషయం నో బ్యాగ్ డే: సీఐ శివప్రసాద్..**

**- విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు బహుమతులు ఇవ్వడం ఆనందంగా ఉంది: గోవిందరాజులు..**

**- రథసప్తమి రోజు వార్షికోత్సవం జరుపుకోవడం చెప్పుకోదగ్గ విషయం: సిహెచ్ వెంకటరమణ..**

**గన్నవరం జనసముద్రం. ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా గన్నవరం లో శ్రీ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం స్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి శివ ప్రసాద్, శ్రీ భారతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సిహెచ్ వెంకటరమణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు సీనియర్ జర్నలిస్ట్ అవ్వారు గోవిందరాజులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి శివప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులను చూస్తే ఆనందం అందుకే ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. నాణ్యమైన విద్య, విద్యార్థినీ విద్యార్థుల పట్ల జాగ్రత్త చూపడం, తల్లిదండ్రులకు నమ్మకాన్ని చూపుతున్నారు అందుకే ఇంత అభివృద్ధి కి కారణమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నో బ్యాగ్ డే ఈ పాఠశాలలో కూడా అమలు చేయడం నాకు నచ్చిన విషయం. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ తత్వంలో ఉన్న పాఠశాలలో విద్యార్థులను చదువుపై మొగ్గు చూపాలని కేవలం చదువుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. కానీ ఈ పాఠశాలలో చదువుతోపాటు ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణ ఉందని ఈ కారణం చేత మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు.

ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి పాఠశాలలో కల్చరల్ కార్యక్రమాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రధానంగా డ్రిల్లు, డ్రాయింగ్, క్రాఫ్ట్, ఈ మూడు ఉన్న పాఠశాలలో గతంలో ప్రభుత్వం గుర్తింపు ఉండేదని, వీటిని టెక్నికల్ సబ్జెక్టుగా పేర్కొనే వారిని తెలిపారు.

కానీఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని అన్నారు.



విద్యార్థులకు దేశభక్తి కలిగించడానికి స్కౌట్స్ , గైడ్స్ ఉండాలని తెలిపారు. వీటివల్ల విద్యార్థులకు దేశభక్తి మరింత పెరుగుతుందని వివరించారు.

**ఈ సందర్భంగా సిహెచ్ వెంకటరమణ మాట్లాడుతూ.**

ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని రథసప్తమి రోజు జరుపుకోవడం గొప్ప విషయం అని తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు భక్తిని కూడా నింపుతున్నారని అనడానికి ఇది ఒక నిదర్శనం అన తెలిపారు. దేశమే ముందు తర్వాతే ఏదైనా అనే విధంగా ఈ స్కూలులో విద్యార్థులకు బోధించే విధానం ఎంతో అద్భుతం అన్నారు.

ఉపాధ్యాయులందరూ క్వాలిఫైడ్ టీచర్లని పేర్కొన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు ఇచ్చే టీచింగ్ క్వాలిటీగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు కూడా అంతే క్వాలిటీగా ఉంటారని మంచి విద్యను అవలంబించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సూరి పవన్, కుమార్ ప్రిన్సిపల్ శైలజ రాజరాజేశ్వరి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపికైన ఎస్ ఐ

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 26**

వేములవాడ, బుర్ర ఎల్లయ్య గౌడ్ ( 41)పోలీస్ శాఖకు అతడు చేసిన సేవలు గాను కేంద్ర ప్రభుత్వం గుర్తించి మెడల్ ప్రకటించడం జరిగింది 1985లో కానిస్టేబుల్ గా చేరి 1991 లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది 2001లో ఏఎస్ఐగా 2013 ఎస్సైగా ప్రమోషన్ పొంది సేవా పథకము , ఉత్తమ సేవ పథకం మహోన్నత సేవ పథకము మరియు ఇండియన్ పోలీస్ మెడల్ పొందడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు.మెరిటేరియస్ ప్రశంసా పత్రాలు150 క్యాచ్ రివార్డ్స్ ఒక 40 జిఎస్సి లు పొందినారు. వీరు 1992 సంవత్సరంలో ఒక ఆపరేషన్ లో పాల్గొనుటకు వెళ్లి బావిలో కూడా



పడడం జరిగిందని, దాంతోపాటు ముగ్గురు ప్రాణాలతో బయటపడగా ఒక కానిస్టేబుల్ చనిపోవడం జరిగిందని నక్సలైట్స్ తీవ్రవాదుల ఏరివేతలో ఎంతో చాకచక్యంగా పనిచేసే అధికారుల మన్న నలను పొంది మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి డిపార్ట్మెంట్ కు ఎనలేని సేవలు చేసి పేద ప్రజలకు నేనున్నానని గర్వంగా చెప్పుతూ ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి బీద ప్రజలను ఆదుకోవడం జరిగినది.మరియు ప్రజలందరితో మంచి స్వభావంతో కలిగి అందరి మన్నలను పొంది గణతంత్ర దినోత్సవం రోజు ఇండియన్ పోలీస్ మెడలు పొందడం జరిగింది. 41 సంవత్సరములు తాను పోలీస్ శాఖకు చేసిన సేవకు మెడల్ ఫర్ మెరిటోరియస్ ఇండియన్ పోలీస్ మెడల్ వచ్చినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యక అభినందనలు తెలిపారు .

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- అర్హత ఉన్న చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు**

**- 24 వేల 603 నూతన రేషన్ కార్డులు జారీ**

**- సన్న వడ్లు పండించిన 1.3 లక్షల రైతులకు 137 కోట్ల 81 లక్షల బోనస్ జమ**

**- 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 21 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా**

**- 111 కోట్ల 54 లక్షల ఖర్చుతో లక్షా 34 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా**

**-గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్**

**జనసముద్రం న్యూస్ : జనవరి 26**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**

అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 24 వేల 603 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పోందుతున్నారని, ఖరీఫ్ 2024-25 సీజన్ కు సిఎంఆర్ రైస్ డెలీవరి 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.

వ్యవసాయ రంగం ఆధునీకరించేందుకు ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునః ప్రారంభించి, జిల్లాలో 61 మంది రైతులను ఎంపిక చేసి 23 లక్షల 36 వేల రూపాయల సబ్సీడితో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. 46 వేల 507 మంది రైతుల నుండి 3 లక్షల 10 వేల 450 మెట్రిక్ టన్నుల సన్న వడ్లు కొనుగోలు చేసి 137 కోట్ల 81 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. జిల్లాలో కోటి 68 లక్షల రూపాయల సబ్సీడితో మరో 3180 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు



కలెక్టర్ పేర్కొన్నారు.

మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 1,18,781 మంది లబ్దిదారులకు 9,30,027 గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సీడితో 500 రూపాయలకే పంపిణీ చేశామని , ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 169 కోట్ల 29 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 6166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ప్రతి వారం నిర్మాణ పురొగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు.

గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 1,34,896 మంది కుటుంబాలకు 111 కోట్ల 55 లక్షల సబ్సీడి భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. టీజీ రెడ్కో ద్వారా మంథని, నంది మేడారం, శ్రీరాంపూర్, అప్పన్నపేట లో 12 కోట్ల రూపాయల వ్యవయంతో 1 మెగా వాట్ సామర్థ్యం చొప్పున విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

"గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం" అని చెప్పిన మహాత్మ గాంధీ స్పూర్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా క్రింద జిల్లాలో 66 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 45 వేల 695 కుటుంబాలకు ఉపాధి చేకూర్చామని, జిల్లాలో 7716 మంది స్వశక్తి సంఘాలకు 477 కోట్ల 86 లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలను, వడ్డి లేని రుణాల పథకం క్రింద 8 కోట్ల 48 లక్షల నిధులు విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక , వ్యాపార నిర్వహణలో శిక్షణ ఇచ్చుటకు పెద్దపల్లి లోని రంగంపల్లి వద్ద వీ- హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం.

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. రాజీవ్ ఆరొగ్య శ్రీ క్రింద మన జిల్లాలో 91 కోట్ల 14 లక్షలు ఖర్చు చేస్తూ 37 వేల 53 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని ఆసుపత్రి వద్ద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, నంది మేడారంలో 5 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేశామని, 51 కోట్లతో జిల్లా కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథనిలో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.

187 కోట్ల 23 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 18 కొత్త రొడ్లు, 119 కోట్లతో కునారం ఆర్.ఓ.బి, 160 కోట్ల 30 లక్షల రూపాయలతో గోదావరిఖని లో చేపట్టిన 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. 2025-26 సంవత్సరంలో 18 జాబ్ మేళాలు నిర్వహించి 290 మంది యువతకు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు .

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 16 కోట్ల 77 లక్షల ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించామని, 41 లక్షలతో 468 పాఠశాలలకు గ్యాస్ సిలీండర్ లు, స్టవ్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు.

జిల్లాలో ఎస్టీ, ఎస్సి, బీసీ, మైనార్టీ గురుకుల ద్వారా విద్యార్థులకు పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు విజయవంతంగా ఎన్నికలను నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలన పై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, పోలీస్ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చాకుంట గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా నడపాలని తీర్మానం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ

**చొప్పదండి (జనసముద్రం న్యూస్):**
మండలంలోని చాకుంట గ్రామంలో జరిగిన ప్రత్యేక గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై, పాలకవర్గం గ్రామ ప్రజల సమక్షంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని రాష్ట్ర పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, గౌస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయించి ఆమోదింప చేయించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం. అనంతరం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు.

చొప్పదండి పట్టణ అభివృద్ధిలో భాగంగా 8వార్డ్ లలో 4కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పట్టణ సుందరీకరణ పనులలో భాగంగ ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లను ప్రారంభించారు.



ఇట్టి కార్యక్రమాలలో మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.







**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర, పురుషోత్తం జనవరి26( జనసముద్రం న్యూస్ ):-**
స్వాతంత్ర భారతావనిని పరిపాలనా పరంగా... అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన సుదినం... గణతంత్ర దినోత్సవం అని కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ళు, పాఠశాలలు, యువజన సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ పతాకవిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కొల్చారం తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ శ్రీనివాసాచారి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ఉమారాణి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శేఖర్, అప్పాజీపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గజినీ వెంకటగౌడ్, పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ దయాకర్ గౌడ్, రంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ స్వర్ణలత విజయకుమార్, పైతర గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ రవితేజ రెడ్డి, తుక్కాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచి దొడ్ల ఆంజనేయులు, ఏటిగడ్డ మాందాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ విమలమ్మ గోపాల్ రెడ్డి, సంగాయిపేట గ్రామపంచాయతీ వద్ద పుర్ర కాంతమ్మ ప్రభాకర్, ఎనగండ్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లక్ష్మీ పెంటయ్య, కోనాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం, చిన్నగంపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వస్త్రం తండా గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ వినోద్ నాయక్, సీతారాం తండా గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కమ్లి మోహన్ నాయక్, వరిగుంతం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ యోహాను, రాంపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నెల్లీ రాజు, కొంగోడు గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ స్వామి, పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచు లతాశ్రీ చంద్రశేఖర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణకావించిజాతీయగీతాన్నిఆలపించారు.




# ఎన్నికల విధుల్లో అంకితభావానికి ప్రశంస

**చింతపల్లి జనవరి 26 జనసముద్రం న్యూస్**
విధుల్లో ఉత్తమ సేవలు అందిస్తేనే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న చెట్టిపల్లి ప్రశాంత్‌ను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంలో, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో, అలాగే సుగమమైన ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించినందుకు గాను ప్రశాంత్‌కు ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డీవో రమణ రెడ్డితో కలిసి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయడంలో, ఓటర్ల భాగస్వామ్యాన్నిపెంపొందించడంలోఅంకితభావంతో పనిచేసిన అధికారులను ఎన్నికల సంఘం ఈ విధంగా గుర్తించడం అభినందనీయమన్నారు. ఇది ఇతర ఉద్యోగులకు కూడా ప్రేరణగా నిలుస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాదవరెడ్డి, డీఏఓ అయూబ్, ఎస్‌హెచ్‌పీ హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్

**జనసముద్రం న్యూస్:**
భువనగిరి పట్టణంలోని జగదాపూర్ చౌరస్తా 26 జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా బోనగిరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు. మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ గెలుపు కొరకు కార్యకర్తలు సన్నద్ధం మన ప్రియతమ నాయకులు స్థానికఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి నాయకత్వంలో భువనగిరి

మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అలాగే ప్రతి వాళ్ళలో సమన్వయంతో కాంగ్రెస్ కౌన్సిలర్ పోటీ చేసిన అభ్యర్థులు గెలుపు కొరకు కృషి చేయాలని ప్రజా ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఈరోజు రేషన్ కార్డులు గానీ సన్న బియ్యం గాని 250యూనిట్లు ఉచిత కరెంట్ గాని మరియు రైతు రుణమాఫీ ఇల్లు కట్టుకునేందుకు పేదలకు 5 లక్షల వరకు ఇందిరమ్మ ఇల్లు మరియు ప్రజా ప్రభుత్వం మరెన్నో కార్యక్రమాలు బోనగిరి





పట్టణం కూడా అభివృద్ధి భువనగిరి గుట్ట రూప్ వే మరియు సమస్యలను మన ఎమ్మెల్యే గారు దృష్టి పెట్టి పరిష్కరించడం జరిగింది ఇంకా ఏమన్నా ఉంటే అవి కూడా పరిష్కారం చేస్తారు రెండో విడుదల కూడా హౌసింగ్ ఇందిరమ్మ ఇండ్లు లోను ఐదు లక్షల రూపాయలు రెండో విడుదల వస్తాయి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోతంశెట్టి మంజుల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెరుగు రామ్మోహన్ బుచ్చల స్వామి డైరెక్టర్ మార్కెట్ కమిటీ పిట్టల రజిత మార్కెట్ డైరెక్టర్ నరసింహ మాజీ కౌన్సిలర్ ఎండి సల్లవుద్దిన్ జిట్ట వేణుగోపాల్ రెడ్డి వెంకట్ నాయక్ భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూర్ ప్రకాష్ ఎండి షరీఫ్ చందుపట్ల విశ్వేశ్వరరావు పెంట ప్రవీణ్ బొంతల నరసింహారావు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు గూడూరు నిఖిల్ రెడ్డి చిన్నగారి బలరాం మధు నరాల జంగయ్య ఎండి సిరాజ్ గౌస్ సాదం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గళం దినపత్రికను నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ;మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

**జనవరి 26 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రజలకు ప్రభుత్వాలకు మధ్యగా ఉంటూ, ప్రజా సమస్యలపై తెలంగాణ గళం దినపత్రిక వాస్తవాలు ప్రచురిస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకొని అనంతరం తెలంగాణగళం దినపత్రిక నూతన క్యాలెండర్2026 ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.. గ్రామాల్లో



ప్రజా సమస్యలపై తెలంగాణ గళం పత్రిక ముందంజలో ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పత్రిక విలేఖరి బండి కిరణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# పలువురు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు







**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:జనవరి 26:**
77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువుర ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తమ ఉద్యోగుల ప్రశంస పత్రాలు సోమవారం అందజేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో ఉద్యోగుల సేవలను గుర్తించి ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రశంస పత్రాలు అందించారు. వీరిలో లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఐకేపీ సూరమళ్ళ భూమక్క,ఎపిఓ వేణుగోపాల్ తదితరులున్నారు.

ప్రశంస పత్రాలు పొందిన ఉద్యోగులకు ఆయా శాఖల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మల్లారెడ్డిపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చింతపల్లి జనవరి 26 జనసముద్రంన్యూస్**
మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక, ప్రభుత్వ పాఠశాలలో భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.





ఈ కార్యక్రమానికి మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి హాజరై గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ నల్ల సునీత రఘుమారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, దేశభక్తి ప్రాముఖ్యతతో పాటు గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.తదనంతరం రైతు వేదికలో గ్రామ సభ నిర్వహించి గ్రామ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, విద్యార్థులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# జిల్లా కలెక్టర్ చే ఉత్తమ మండల విద్యాధికారి అవార్డు అందుకున్న కృష్ణ హారి పలువురిఅభినందనలు అందుకుంటున్నఎంఇవో



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 26**
ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణహరి జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతులు మీదుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డు అందుకున్నారు, ప్రతి సంవత్సరం అత్యుత్తమ పనితీరు, అంకితభావం కనబర్చినఅధికారులకు ఇచ్చే అవార్డు లలో విద్యాశాఖ నుండి ఉత్తమ మండల విద్యాధికారి గా ఎల్లారెడ్డిపేట్ మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణహరి జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి కృష్ణ హరి ని 1982-83 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన ఎల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి వైశ్య సంఘం ప్రతినిధి బచ్చు ఆంజనేయులు, లైన్స్ క్లబ్ చైర్మన్ కోలకాని శంకర్, లక్ష్మణ్, మండల.ఉపాధ్యాయు లు వివిధ సంఘాల బాధ్యులు,మండల ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు.

# భీమారం మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 26:**
భీమారం మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, భీమారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం. సదానందం, బి ఆర్ ఎస్ పార్టీ జెండా వద్ద మండల పార్టీ అధ్యక్షుడు కలగుర రాజ్ కుమార్, పద్మశాలి సంఘం వద్ద అధ్యక్షుడు గుడిమల్ల వెంకటేశ్వర్లు, జాతీయ జెండా ఎగిరే వేశారు, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశరాజ్యాంగంప్రపంచంలో కెల్లా అత్యుత్తమైనదని, ఈరోజు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా భారత పౌరులందరికీ న్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్క వ్యక్తి రాజ్యాంగం యొక్క గొప్పతనం తెలుసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి..
# దళిత సంఘాల నేతల డిమాండ్




**జన సముద్రం న్యూస్ : జనవరి26 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలను రేప్ చేస్తే పుణ్యం వస్తుందంటూ మహిళలను కించపరుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని వివిధ దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫూల్‌సింగ్ బరయ్యా చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని వారు మండిపడ్డారు. రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యంగంతోనే దేశంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు అందుతున్నాయన్నారు. ముఖ్యంగా స్త్రీలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించేలా రాజ్యంగంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక ఆర్టికల్స్‌ను అంబేద్కర్ పొందుపర్చారన్నారు. ఐతే కొంతమంది మూర్ఖులు రాజ్యంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతూ భారత రాజ్యాంగం అమలుల్లోకి వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా, నేటికి ఎస్సీ, ఎస్టీ, బీసీల పై అగ్రనేతల దురహంకారం తగ్గటం లేదని వారు వాపోయారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నామని, అందులో భాగంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మీ అంబేద్కర్ పుస్తకం అందించి ఘన సన్మానించమన్నారు. ఈకార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ సోసైటీ ఫౌండర్ లింగమల్ల శంకరయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి, మహిళ సంఘం నాయకురాలు ఎస్.రామలక్ష్మీ, ఈ.భాగ్యలక్ష్మి, పీ.విజయ, ఎండీ సూర్య, శీర్ష తదితరలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:జనవరి 26:**

పట్టణంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక ఊట్కూర్ చౌరస్తాలో జెండా కార్యక్రమం నిర్వహించి అనంతరం తోటి మిత్రుడు ప్రమోషన్ పై ఇక్కడ నుండి వెళ్లి పోతున్న సురేష్ ను అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

అనంతరం తోటి మిత్రుడు ఇటీవల జరిగిన ఎలక్షన్ లో వార్డ్ మెంబర్ గా గెలిచిన కోన రవి ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ అధ్యక్షుడు నంది తిరుపతి,ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా సీనియర్ అగ్రి ఎంప్లాయిస్ కూడేలి భీమేష్,నెల్కి శంకర్,కలల రమేష్,అత్తె సుధాకర్,పెండం తిరుపతి,గొర్ల సుధాకర్,చెరుకు వేణుగోపాల్,చుంచు సతీష్, వెంకటేష్, సురేష్,శ్రీనివాస్,కొల సతీష్,పెట్టం కుమార్,గడిగొప్పుల రాజు,బుద్దె శ్రీనివాస్,పవన్,శ్రీనీత్,రేగుంట రమేష్,తిరుపతి,వరుణ్,అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య కురంపల్లిలో హజరత్ మహబూబ్ సుబాని ఉర్సు ఉత్సవాలు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్.





**జనసముద్రంన్యూస్,జనవరి 26:**

చింతపల్లి మండలం కురంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న 68వ హజరత్ మహబూబ్ సుబాని ఉర్సు ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ ఆహ్వానం మేరకు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రాంత ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి, సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఉర్సు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకలని ఎమ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి ఇలాంటి ఉత్సవాలను జరుపుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని మతాల పండుగలు, ఉత్సవాలకు సమాన గౌరవం ఇస్తూ ప్రజల విశ్వాసాలను కాపాడుతోందని చెప్పారు. కురంపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట మహేష్, దర్గా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకత్వా పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేదీకి గుర్తుగా ప్రతి సంవత్సరం మన దేశంలో జనవరి 26న 'గణతంత్ర దినోత్సవం'గా నిర్వహిస్తారని, భారత సంస్కృతిలో భాగమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తించడంతోపాటు స్వాతంత్ర్యోద్యమంలోఅమరులైనవారినిగౌరవించుకోవడం ఈ గణతంత్ర దినోత్సవం ముఖ్య ఉద్దేశమని ఉప ప్రధానోపాధ్యాయురాలు ఐశ్వర్య సంబశివన్ తెలిపారు. వీరులపాడు మండలంలోని పొన్నవరం గ్రామంలో గల ఏకత్వా పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సంబశివన్ జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఐశ్వర్య మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ఇది కేవలం ఒక పుస్తకం కాదు.. కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం అని అన్నారు.

ఈకార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గన్నవరం ట్రాఫిక్ ఎస్సై ఐ. ఎం శ్రీనివాస్ కు అత్యుత్తమ పురస్కారం అవార్డు



**కృష్ణా జిల్లా-గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం ట్రాఫిక్ ఎస్సై ఐ. ఎం .శ్రీనివాస్ కు విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినశీదుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు మచిలీపట్నం లో జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు.శ్రీనివాస్ కొంతకాలంగా బాపులపాడు మండలం వీరవల్లి స్టేషన్లో ఎస్సై గా విధులు నిర్వర్తించి ఇటీవల గన్నవరం ట్రాఫిక్ ఎస్సైగా బదిలీ అయ్యారు. గతంలో గన్నవరం స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. శ్రీనివాస్ తనదైన శైలిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించటం తో ఉన్నతాధికారులు గుర్తించి ఆయనకు అవార్డును అందజేశారని పలువురు ప్రశంసించారు.తన ప్రతిభను గుర్తించి అవార్డును అందజేసిన ఉన్నతాధికారులకు ఎస్సై శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# హనుమాన్ జంక్షన్ ఎస్సై వి.సురేష్ కు అత్యుత్తమ పురస్కారం అవార్డు



**కృష్ణా జిల్లా-గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ విధుల్లో కు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినశీదుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ సోమవారం మచిలీపట్నం లో జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఎస్సై సురేష్ తనదైన శైలిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించటం తో ఉన్నతాధికారులు గుర్తించి ఆయనకు అవార్డును అందజేశారని పలువురు ప్రశంసించారు.

తన ప్రతిభను గుర్తించి అవార్డును అందజేసిన ఉన్నతాధికారులకు ఎస్సై సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు

# డిండి పాఠశాలకు (డయాస్) స్టేజిని నిర్మాణం చేయించిన పూర్వ విద్యార్థులు







**జనసముద్రం న్యూస్ జనవరి 26:డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 - 89 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థుల దాతృత్వంతో సుమారు లక్ష రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసిన డయాస్( స్టేజి)ను రిపబ్లిక్ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొనిసోమవారం ప్రారంభించుకున్నారు. పూర్వ ఉపాధ్యాయుడు వంగాల శేఖర్ రెడ్డి,ఇన్చార్జి హెచ్ఎం తిరుపతయ్య చేతుల మీదుగా నూతన డయాస్ ను ప్రారంభోత్సవం చేశారు.

కార్యక్రమానికి 1988- 89 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఎలకుర్తి మల్లేష్ ,కాసం శ్రీనివాసులు, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, నల్లగంతుల బాలయ్య,షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

దాతలకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా సన్మానించారు.తదుపరి కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించిన క్రీడలలో విజేతలైన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ నల్లగంతుల రవి చేతులమీదుగా బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు, విద్యార్థులు,నవశక్తి యువజన సంఘం సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన ఎల్కతుర్తి మండల కల్లుగీత కార్మిక సంఘ అధ్యకుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్



**ఎల్కతుర్తి జనవరి 26,(జనసముద్రం)**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను సోమవారం మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో ఎల్కతుర్తి కల్లుగీత కార్మిక సంఘ మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మండల గౌడ సంఘ నాయకులు కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాలు తక్షణమే చెల్లించి, గీత వృత్తికి ఆధునీకరణత చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దూలం ప్రభాకర్, గౌడ సంఘం అధ్యక్షులు గొడిశాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు గొడిశాల రాజేష్ గౌడ్, క్యాషియర్ శ్రీపతి సదానందం, గౌడ సంఘం డైరెక్టర్ గొడిశాల సుమన్ గౌడ్, కందాల మొగిలి, విక్రమ్ గౌడ్, జనగాని సురేష్, జనగాని రాజు, జనగాని ప్రవీణ్, శ్రీపతి భిక్షపతి, గోడిశాల సమ్మయ్య(బక్క) కొత్తకొండ కుమారస్వామి, విజయ్, రాజ్ కుమార్ చేరాలు, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయాలి : సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజులు

జనసముద్రంన్యూస్, జనవరి 26
నర్సరావుపేట, పల్నాడు జిల్లా, :

సోమవారం నర్సరావుపేట పట్టణంలోని సీపిఐ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరిపారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు, ఈ సందర్భంగాకాసారాంబాబు,చక్రవరంసత్యనారాయణ రాజు మాట్లాడుతూ.. ప్రజలమైన మనము మన భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య వ్యవస్థ గా నిర్వహించేందుకు పవిత్ర దీక్షతో ఉండాలన్నారు. మన దేశ పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన భావ ప్రకటన మతవిశ్వాస ఆరాధన స్వేచ్ఛను హోదాలను, అవకాశాలను సమానత్వాన్ని సాధించేందుకు, వ్యక్తి గౌరవాన్ని జాతి ఐక్యత, సమగ్రతను కల్పించే విధంగా సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని మన రాజ్యాంగ నిర్ణాయక సభ 1949 నవంబర్ 26 వ



తేదీన ఈ రాజ్యాంగాన్ని స్వీకరించిందన్నారు. ఎస్సీ



ఎస్టీ, మైనార్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలన్నారు. దేశంలో జరుగుతున్న మత దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి, సిపిఐ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, యు, రాజు, సాంబ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక పాదయాత్ర ప్రజా శక్తి

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 26

మహారాష్ట్రలోని పాల్ఘర్ గడ్డ మరోసారి పోరాటాల అడుగుల మోతతో దేశం దృష్టిని ఆకర్షించింది. సమస్యల పరిష్కారం కోసం అక్కడి రైతులు ఇటీవల చేసిన పాదయాత్ర చరిత్ర సృష్టించింది. అఖిల భారత కిసాన్ సభ పిలుపుతో, సిపిఎం నేతృత్వంలో జరిగిన ఈ లాంగ్‌మార్చ్‌లో దాదాపుగా 50 వేల మంది ఆదివాసీలు, రైతులు, వ్యవసాయ కూలీలు కదంతొక్కారు. మహారాష్ట్రలోని చరోతిలో ప్రారంభమై పాల్ఘర్ కలెక్టరేట్ వరకు 60 కిలోమీటర్ల మేర ఈ యాత్ర సాగింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు కదలి పాదయాత్రలో పాల్గొనడం ఒక రికార్డు నిజానికి వారు లేవనెత్తిన సమస్యలు ఏ ఒక్క జిల్లాకో,ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమైనవి కావు. గ్రామీణ, ఆదివాసీ భారతం ఎదుర్కొంటున్న వ్యవస్థాగతనిర్లక్ష్యానికి విధానపరమైన దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన ప్రజా ప్రతిఘటన ఇది! పాలకుల అడుగులకు మడుగులొత్తే కార్పొరేట్ మీడియాపెద్దగా పట్టించుకోకపోయినప్పటికీ, రైతాంగం సంఘటితమై కదిలిన తీరు, మొండిగా వ్యవహరించిన ప్రభుత్వ మెడలు వంచిన తీరు భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశమే. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు. ఎఐకెఎస్ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్ ధావ్లే, విజు కృష్ణన్ తదితరులు ఈ చారిత్రాత్మక పాదయాత్రకు నాయకత్వం వహించారు.

సాగు భూములపై రైతులకు యాజమాన్య హక్కులు ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈ పాదయాత్ర ప్రారంభమైంది. అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామసభల అధికారాలను హరించే ధోరణిని విరమించాలని, పెసా చట్టాన్ని క్షేత్రస్థాయిలో నిజంగా అమలు చేయాలని కూడా రైతులు డిమాండ్ చేశారు. వీటితో పాటు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను మానుకోవాలని విత్తన, విద్యుత్ సవరణ బిల్లులు, లేబర్ కోడ్లు ఉపసంహరించాలని రైతులు కోరారు. కొన్ని స్థానిక డిమాండ్లు కూడా



ఉన్నాయి. పాదయాత్రలో రైతులు వేసిన ప్రతి అడుగు ప్రభుత్వ విధానాలపై ఒక ప్రశ్నగా మారింది. ప్రతి నినాదం నిర్లక్ష్యంపై పోరాటంగా మారుమ్రోగింది. మార్గమధ్యలో వచ్చిన ప్రతి చిన్న గ్రామం నుండి పెద్ద పట్టణాల వరకు ప్రజలు మద్దతు తెలపడం, స్వచ్ఛందంగా యాత్రలో భాగస్వాములు కావడం రైతాంగం లేవనెత్తిన సమస్యల తీవ్రతకు నిదర్శనం. దీంతో బెంబేలెత్తిన మహారాష్ట్ర బిజెపి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగింది. కలెక్టరేట్‌లో నిరసనలకు అనుమతి ఇచ్చే ప్రాంగణాన్ని మూసివేసింది. అడ్డుకునే ప్రయత్నం చేసింది. అయితే, రైతాంగం ఏమాత్రం వెనకడుగు వేయకపోవడం గమనార్హం. కలెక్టరేట్ ఎదుట ధర్నాకుదిగింది.జాతీయరహదారిని దిగ్బంధించింది. నిర్దిష్ట కాలవ్యవధిలో డిమాండ్లను రాతపూర్వకంగా అంగీకరించకపోతేముంబయి దిశగా పాదయాత్రను కొనసాగిస్తామని ప్రకటించిన రైతులు, ఆ మేరకు సన్నాహాలు కూడా ప్రారంభించారు.

దీంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. కీలక సమస్యల పరిష్కారానికి కలెక్టర్ రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. రైతాంగం లేవనెత్తిన ఇతర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. ఇది ఈ పాదయాత్ర సాధించిన ముఖ్యమైన విజయం. ఈ విజయం సంఘటిత శక్తి యొక్క బలాన్ని మరోసారి రుజువు చేసింది.

ఇటువంటి సంఘటిత పోరాటాలు మహారాష్ట్రకు కొత్త కాదు. వర్లీ ఆదివాసీ పోరాటం, నాసిక్ నుండి ముంబాయి వరకు రైతాంగం 2018లో నిర్వహించిన సుదీర్ఘ పాదయాత్ర అక్కడి ప్రజల పోరాట స్ఫూర్తికి ఉదాహరణలు. తాజా పాదయాత్ర కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించింది. కలెక్టర్.రాతపూర్వకంగా ఇచ్చిన హామీతో పోరాటాన్ని విరమించినప్పటికీ, విధానపరమైన మార్పులు రావడమే అత్యంత కీలకం. అటవీ హక్కుల అమలులో నిర్లక్ష్యం దేశవ్యాప్తంగా కొనసాగుతోంది. మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఏమాత్రం మార్పు లేదు.లేబర్.కోడ్లుకార్మికహక్కులను బలహీనపరుస్తూ కార్పొరేట్ లాభాలకు మార్గం వేస్తున్నాయి.

వీటన్నింటిని కలిపి చూస్తే, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల పక్షాన కాకుండా కార్పొరేట్ల పక్షాన నిలబడుతోందన్న విషయం స్పష్టమవుతోంది. ఈ వైఖరి మారకపోతే మహారాష్ట్రలో మొదలైన ఈ నిరసన జ్వాల దేశవ్యాప్తంగా వ్యాపించడం ఖాయం!

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి







జనసముద్రం , జనవరి 26

భువనగిరి మున్సిపాలిటీలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పదో వార్డులో సోమవారం మెగా హెల్త్ క్యాంపు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

పదో వార్డ్ లోని ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కాంగ్రెస్ నాయకులుబింగి నరేష్ సొంత నిధులతో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇట్టి హెల్త్ క్యాంపులు ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన ప్రత్యేక వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేశారు. అవసరమైన వారికి కంటి శాస్త్ర చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేయడం వార్డు ప్రజలకు ఆరోగ్యం కోసం క్యాంపు నిర్వహించారు దీనితో పాటు దంత పరీక్ష బీపీ పరీక్ష కంటి పరీక్ష జనరల్ ట్రీట్మెంట్ చేసి మందులు అందజేశారు ప్రజల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. క్యాంపులు వందలాది మంది పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బింగి నరేష్ మాట్లాడుతూ పదో వార్డు లోని ప్రతి ఆరు నెలల ఒకసారి వార్డులోని ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశామని వాడు ప్రజలకు హామీ ఇచ్చాడు. మహిళలకు త్వరలోనే మహిళలకు ప్రత్యేకంగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తారని అన్నారు. ఈ ఉచిత హెల్త్ క్యాంపు తన సొంత నిధులతో ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, టిపిసిసి పోత్నాక్ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, మాట్లాడుతూ ప్రజలకు సేవ సేవ చేయాలనే సేవా కార్యక్రమాలతో వాడు ప్రజలకు ఆరోగ్యనిత సేవలందించాలని ఈ మెడికల్ హెల్త్ క్యాంపు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి హౌసింగ్ బోర్డ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మమ్మద్ ఇలియాస్, వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా, శీలం క్రాంతి రెడ్డి, రత్నం రాజశేఖర్, కవిత డిస్కో ఆదినారాయణ, డి రాములు, మాటూరు బాలేశ్వర్ ,బింగి సురేష్, యూత్ సభ్యులు వంశీ సాయి శ్రీకాంత్ భరత్ డాక్టర్స్ వెంకటేష్, భరత్ కుమార్, డాక్టర్ జయశ్రీ,, వార్డు సభ్యులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




మల్కాజ్‌గిరి,26 జనవరి, జనసముద్రం న్యూస్

మల్కాజ్‌గిరి న్యూ మీర్జాలగూడ ఎక్స్ రోడ్‌లో బిక్షపతి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.




అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆలోచనలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీ బాలనర్సింహా, రాజయ్య, కిషన్, నాగరాజు, చరణ్, కూనల్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## మాజీ రేషన్ డీలర్ చంద్రయ్య భౌతికకాయానికి ఎమ్మెల్యే బాలునాయక్ నివాళులు





చింతపల్లి జనవరి 26 జనసముద్రంన్యూస్

మాల్ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగిరేకుల శ్రీకాంత్ తండ్రి, మాజీ రేషన్ డీలర్ చంద్రయ్య ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నేడు శ్రీకాంత్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రయ్య భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయాలనే బాధ్యతతో రేషన్ డీలర్‌గా చంద్రయ్య చేసిన సేవలు ప్రశంసనీయం అని అన్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా మాల్ పట్టణ ప్రజలకు కూడా తీరని లోటుగా పేర్కొన్నారు.తదుపరి అంగిరేకుల శ్రీకాంత్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలోఎమ్మెల్యేతోపాటుస్థానికప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్‌పార్టీనాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట టౌన్ లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా యం.చిట్టి బాబు ఏకగ్రీవంగా ఎన్నిక



జనసముద్రం జమ్మికుంట టౌన్ న్యూస్ ప్రతినిధి: 26 జనవరి

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట (టౌన్) లోకల్ ఆటో యూనియన్ నూతన ప్రెసిడెంట్ ఏకగ్రీవంగా మారపల్లి చిట్టిబాబు ను ఎన్నుకోవడం జరిగింది.

వైస్ ప్రెసిడెంట్. ఎం.డి.రఫీ, క్యాషియర్ శనిగరపు దేవేందర్, సలహాదారులు మార పెల్లి శ్రీనివాస్, మైస సదానందం, దండ వీణ మధు,మీడియా కన్వీనర్ జీడి కుమార్ ,అలాగే సీనియర్ ఆటో కార్మికులు అన్వేష్, వేముల రమేష్, పోతిరెడ్డి మల్లయ్య పూదరి ప్రవీణ్, సతీష్, కంది రమేష్, రాంబాబు, రాజు ,మధు, శ్రీనివాస్, శీలం రమేష్, మహేష్, అభిరామ్, మద్దెల రాజు, తడిగొప్పుల అజయ్, దొడ్డే అభిరాజు, మల్లయ్య




తదితరులు పాల్గొన్నారు.

## ఆలంఖాన్‌గూడలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




శంకర్ పల్లి,(జనసముద్రంన్యూస్ జనవరి 26)

శంకర్ పల్లి మండలం ఆలంఖాన్‌గూడ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కందూరి మాధవి శ్రీనివాస్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జాతీయ గీతం ఆలపించగా గ్రామమంతా దేశభక్తి నినాదాలతో మార్మోగింది.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.

ఈ పోటీల్లో గ్రామ యువత, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి సర్పంచ్ కందూరి మాధవి శ్రీనివాస్ గౌడ్ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కందూరి మాధవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తి భావనను మరింత బలపరిచే గొప్ప పండుగ అని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను గుర్తుంచుకొని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజనులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఆలంఖాన్‌గూడ గ్రామం మొత్తం పండుగ వాతావరణంతో ఉత్సాహంగా కళకళలాడింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram